జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 16 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 143 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం జ్యేష్ఠ మాసం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు సూర్యోదయం సూర్యాస్తమయం 5.26 6.30 శుద్ధ పాడ్యమి ఉ. 6.42 వరకు తదుపరి విదియ తె.4.19 వరకు తదుపరి తదియ యోగం నక్షత్రం ఆరుద్ర రా. 7.27 వరకు తదుపరి పునర్వసు కరణం గండ ఉ. 7.31 వరకు తదుపరి వృద్ధి తె.4.31 వరకు తదుపరి ధృవం బవ ఉ. 6.42 వరకు తదుపరి భాలవ సా. 5.31 వరకు తదుపరి కౌలవ తె.4.19 వరకు తదుపరి తైతుల

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ప్రాజెక్టుల ఏర్పాటు ఇదే సరైన సమయం

- తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం
- స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో నిర్వహించిన భేటీలో పాల్గొన్న సీఎం
- భూ సమీకరణ విధానం ద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని వివరించిన చంద్రబాబు
- భారత్ అతి పెద్ద ఆర్థికశక్తి అని స్పష్టం



**అమరావతి**

స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సమావేశానికి సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, మంత్రి పి.నారాయణ, సింగపూర్ స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులు హాజరయ్యారు. ఇప్పుడు భారత్ నిద్రపోతున్న ప్రాంతం కాదు. భారత్ సంస్కరణలతో దూసుకుపోతున్న అతి పెద్ద ఆర్థికశక్తి అని సీఎం స్పష్టం చేశారు. ప్రధాని మోదీ లాంటి ఆధునిక ఆలోచనలు ఉన్న వ్యక్తి దేశాన్ని ఓ అద్భుతమైన వేగంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. చైనా లాంటి దేశాలు ఆర్థిక అభివృద్ధి సాధించటానికి దశాబ్దాల కాలం పట్టిందన్న సీఎం వివరించారు. కానీ భారత్‌కు అంత సమయం పట్టటం లేదని అన్నారు. మెడికల్ టెక్నాలజీ సహా ఇతర ఆధునిక పరికరాల తయారీలో భారత్ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఇప్పుడు భారత్ నుంచి ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. భారత్‌ను నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏపీలో పెట్టుబడుల విషయంలో ప్రధాని చొరవ కారణంగా ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని వివరించారు. హిందూ గ్రోత్ రేట్ 1 - మిగతా 3లో



## భారత అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రం

- లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణి పరీక్ష సక్సెస్
- లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ
- ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ప్రయోగం
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి రూపకల్పన
- భారత సుదూర లక్ష్య ఛేదన సామర్థ్యం పెరిగిందని వెల్లడి
- డీఆర్‌డీఓ బృందాన్ని అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి

- జయపురలో ఆందోళన చేస్తుండగా దాడి చేసిన గుర్తుతెలియని వ్యక్తులు
- అభిజిత్ దీప్కే చెంపపై కొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- అభిజిత్ దీప్కేపై దాడి చేసిన వారిని చితకబాదిన కాక్రోచ్ పార్టీ కార్యకర్తలు

## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

- ఏఏఐబీ నివేదిక కోసమే ఎదురుచూస్తున్నాం
- ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై స్పందించిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఈ దురజటనకు సంబంధించిన దర్యాప్తు తుదిదశలో ఉందని వెల్లడి




# పశ్చిమాసియాలో శాంతికి మార్గం

- అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ
- అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు ప్రకటన
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెర దించేందుకు అవగాహన
- హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు ప్రకటించిన ట్రంప్
- ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ.. శాంతి నెలకొనాలని ఆకాంక్ష



**హైదరాబాద్**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు ముగింపు పలికే దిశగా అమెరికా, ఇరాన్‌లు ఒక అంగీకారానికి రావడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఘర్షణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణకు ఈ పరిణామం కీలకంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్య కార్యకలాపాలకు భరోసా - మిగతా 3లో



## ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్

- విదేశాంగ విధానంలో సమతుల్యత అవసరం: కాంగ్రెస్
- అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందాన్ని స్వాగతించిన కాంగ్రెస్
- పాకిస్థాన్ అంతర్జాతీయ స్థాయిలో ప్రభావం పెంచుకుందని జైరాం రమేశ్ వ్యాఖ్య

అమరవీరులను గుర్తించేందుకు

# 12 సంవత్సరాలు సరిపోలేదా?

- తెలంగాణ ఏర్పాటుపై మరోసారి స్పందించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్
- ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వెలిబుచ్చానని స్పష్టం
- తెలంగాణలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని నేతలకు హామీ



**హైదరాబాద్**

తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదని ఆ పార్టీ అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వెలిబుచ్చానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని విభజించిన నాటి నుంచి ఇవాల్టికి కాంగ్రెస్ ధోరణి మారలేదని, కాంగ్రెస్ విభజన తీరు అసంతృప్తిని, అశాంతిని సృష్టించిందని పేర్కొన్నారు. దిల్లీలో పార్టీ నేతలతో - మిగతా 3లో



## కేవలం వ్యవస్థ వైఫల్యం కాదు

- కోట్ల మంది యువత కలలపై జరిగిన దాడి'
- పేపర్ లీకేజీపై రాహుల్ గాంధీ
- 'విద్యార్థులు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు
- పైగా కలలు కన్నందుకు శిక్ష పడుతోంది'
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- మరోవైపు నీట్ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న ఎన్‌టీఏ

పాపికొండల్లో పర్యాటకుల భద్రత కోసం

# ప్రభుత్వం చర్యలు

- బోట్లలో విస్తృత తనిఖీలు
- పాపికొండల్లో పర్యాటకుల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు
- గోదావరి నదిలో పాపికొండలు వెళ్లే పర్యాటక బోట్ల భద్రతపై తనిఖీలు
- ప్రతి బోటుకూ ఫిట్‌నెస్ ధ్రువపత్రం తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు



**అమరావతి**

పోలవరం జిల్లాలో పాపికొండలు పర్యటకుల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గోదావరి నదిలో పాపికొండలు పర్యటనకు వెళ్లే పర్యాటక బోట్లను విస్తృత తనిఖీలు చేయిస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నదిలో తిరిగే బోట్ల భద్రతా ప్రమాణాలను స్థానిక అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో పలు ఘటనలు జరిగిన దృష్ట్యా అప్రమత్తమైన అధికారులు, భద్రతపై అత్యంత ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలకు ఉపక్రమించారు. ఇవాల్టి నుంచి విహార యాత్ర తాత్కాలికంగా నిలిపివేసి బోట్లను తనిఖీలు చేస్తున్నారు. దేవీపట్నం మండలం గండి పోచమ్మ ఆలయం వద్ద - మిగతా 3లో

# కొండ పేట స్మార్ట్ కిచెన్ పరిశీలించిన జిల్లా అధికారులు





**ప్రజాశక్తి చెన్నూరు జూన్ 15** చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్ సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ రాజలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి పరిమళ జ్యోతి, తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీ ఒక్కరిని మోహన్ రావు మండల విద్యాశాఖ అధికారి సునీత, ఏపిఎం వెంకటేష్ స్మార్ట్ కిచెన్ సందర్శించారు. చెన్నూరు మండలం కొండ పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన మొదటి రోజున కనబడ ప్రభుత్వ పాఠశాల హై స్కూల్ చెందిన 70 మంది విద్యార్థులు విద్యార్థులు విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తయారు చేసే విధానం అధికారులు పరిశీలించారు, ఆహార పదార్థాలు నాణ్యత, పరిశుభ్రత, పంట ప్రక్రియ భద్రతా చర్యలు మరియు విద్యార్థులకు అందించ భోజనం నాణ్యత పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ లో ఆధునిక పద్ధతుల ద్వారా పరిశుభ్రమైన నాణ్యతమైన భోజన తయారుచేస్తుంది తీరుపై అధికార సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పోషక ఆహారం అందించడంలో స్మార్ట్ కి ఇచ్చిన వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని వారు అన్నారు. అనంతరం సంబంధిత సిబ్బందికి అవసరం సూచనలు చేస్తూ పరిశుభ్రత మరియు నాణ్యత ప్రమాణాలు నిరంతరం పాటించాలని ఆదేశాలు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యము పోషకాహార భద్రత అత్యంత ప్రాథమిక ఇవ్వాలని వారు సూచించారు.

## చింతలచెరువు గ్రామంలో
# వైభవంగా శివ పార్వతుల కళ్యాణోత్సవం





**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.......**

**చాగలమర్రి , జూన్ 15( ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చింతలచెరువు గ్రామంలో శివాలయం 41వ రోజు ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా మంజునాథ శర్మ ఆధ్వర్యములో మండలాభిషేక పూర్వక మహాసంప్రోక్షణ , శివ పార్వతుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రశాంత్ శర్మ , సాయి భరత్ శర్మ , సాయి శ్రావణ్ శర్మ , మాదిరెడ్డి సుబ్బారెడ్డి ధర్మపత్ని అఖిల , హనుమంత్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవి , చంద్ర భరత్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మీ సునంద , సాయి అక్షిత్ రెడ్డి , సాయి ఆహిష్ , సౌజన్య , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా......






**మెలియాపుట్టి (ప్రతినిధి):**
**పి రవికుమార్ రెడ్డి**

**ప్రజా జ్యోతి జూన్ 15 :** మెలియాపుట్టి మండల కేంద్రంలో అకాల ఈదురుగాలులు,వర్షాల కారణంగా రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన కారణంగా గ్రామపంచాయతీ రక్షిత మంచినీటి పథకం ద్వారా త్రాగడానికి మరియు వాడుకక నీరు సరఫరా కాకపోవడం వలన స్థానిక ప్రజలకు త్రాగడానికి నీరు లేకఇబ్బంది పడుతున్న దృష్ట్యా టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన. రాజశేఖర్ రెడ్డి తన సొంత డబ్బులతో ట్యాంకర్లను ఏర్పాటు చేసి మంచినీటిని పలు వీధుల్లో ప్రజలకు సరఫరా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు దుక్క శంకర్ రెడ్డి, గాలి. రామకృష్ణ, స్థానిక ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ జాగ్రత్తలు తప్పనిసరి


**వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు తాకొద్దు.. తడిచేతులతో ప్లగ్‌లు ముట్టొద్దు...!**

**--- హోళగుంద విద్యుత్ ఏఈ ఓబులమ్మ**

**హోళగుంద, జూన్ 15, ప్రజా జ్యోతి న్యూస్ -** వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు, రైతులు విద్యుత్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోళగుంద విద్యుత్ సహాయ ఇంజనీర్ ఓబులమ్మ కోరారు. మండల పరిధిలో ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడినా, లేదా చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడినా వెంటనే తమకు లేదా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని,తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు, రైతులకు పలు కీలక సూచనలు చేశారు:ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు మా సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఏదైనా కారణం చేత విద్యుత్ అంతరాయం (పవర్ కట్) ఏర్పడితే, ప్రజలు లేదా రైతులు కనీసం ఒక గంట పాటు ఓపికతో వేచి ఉండాలన్నారు. అలా కాకుండా కొందరు స్వయంగా విద్యుత్ సరఫరాను బంద్ చేయడం వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగుతుందనీ,ఈ గంట వ్యవధిలోనే మా సిబ్బంది రంగంలోకి దిగి సమస్యను పరిష్కరిస్తారన్నారు.

**తడి చేతులతో ముట్టుకుంటే ప్రమాదం...!**

ఇళ్లలో ఉపయోగించే విద్యుత్ పరికరాల పట్ల నిర్లక్ష్యం వద్దని ఏఈ హెచ్చరించారు.గృహాల్లో వాడే విద్యుత్ హీటర్లు, వాషింగ్ మిషన్లు, మోటార్లు, ఫ్రిజ్ల ప్లగ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ తడి చేతులతో తాకరాదన్నారు.తడి చేతులతో ముట్టుకుంటే విద్యుతఘాతానికి (షాక్) గురై ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.

ప్లగ్‌లను ఆన్/ఆఫ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు.ముఖ్యంగా ప్లగ్ సాకెట్ నుండి తీసేటప్పుడు ముందుగా స్విచ్ ఆఫ్ చేయడం మరువకూడదని సూచించారు.

**ఫిర్యాదుల కొరకు సబ్ స్టేషన్ల ఫోన్ నెంబర్లు**

విద్యుత్ సమస్యలపై ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు కింది నెంబర్లకు సంప్రదించాలని ఏఈ ఓబులమ్మ తెలిపారు. హోళగుంద సబ్ స్టేషన్ 8712480425 నేరణికి సబ్ స్టేషన్ 8712625781 కోగిలతోట సబ్ స్టేషన్ 8712037015 మండల కేంద్రమైన హోళగుండలో విద్యుత్ లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్ లేదా ఏఈ నెంబర్లలో దేనికైనా ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సమస్యను వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

**లైన్‌మెన్ల జాబ్ చార్ట్ విడుదల: సమయం వృథా చేసుకోవద్దు**

సమస్యల పరిష్కారం మరింత సులభతరం కావడం కోసం ఆయా గ్రామాల విద్యుత్ లైన్‌మెన్ల పేర్లు, ఫోన్ నెంబర్లతో కూడిన జాబ్ చార్ట్ ను ఏఈ విడుదల చేశారు. ప్రజలు ఇతరులను సంప్రదించి సమయాన్ని వృథా చేసుకోకుండా, నేరుగా తమ గ్రామానికి కేటాయించిన లైన్‌మెన్‌ను సంప్రదిస్తే పనులు త్వరగా పూర్తవుతాయని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈతో పాటు విద్యుత్ లైన్‌మెన్లు మౌనేశాచారి, ఉలుగప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిరివెళ్ల( రజక), చాకలిపేట పొదుపు సంఘాల్లో బుక్ కీపర్ వసూళ్లపై సభ్యుల ప్రశ్నలు



**నంద్యాల (శిరివెళ్ల) ప్రజాజ్యోతి:జూన్=15** సిరివెళ్ల మండలంలోని (రజకులు), చాకలిపేట స్వయంసహాయక సంఘాలకు చెందిన కొంతమంది సభ్యులు బుక్ కీపర్ వసూళ్లపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం గ్రూపు సభ్యులు బ్యాంకు రుణాలు పొందగా, లక్ష రూపాయల రుణం తీసుకున్న ప్రతి సభ్యురాలు వద్ద రూ.400 చొప్పున వసూలు చేసినట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. మూడు లక్షల రూపాయల రుణం తీసుకున్న వారి వద్ద రూ.1,200 చొప్పున వసూలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ వేతనం పొందుతున్న బుక్ కీపర్ గ్రూపు ఖాతాల నిర్వహణ, బుక్ రాయడం పేరుతో ప్రతి సభ్యురాలు వద్ద నెలకు రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారని సభ్యులు పేర్కొన్నారు. పది మంది సభ్యుల నుంచి నెలకు రూ.100 వరకు సేకరిస్తున్నారని ఆరోపించారు. ఈ వసూళ్లు అధికారిక నిబంధనల ప్రకారమేనా లేక అదనపు వసూళ్లా? అనే విషయంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని సభ్యులు కోరుతున్నారు. ఈ అంశంపై ఏపీఎం (ఎపిఎం) మరియు సంబంధిత శాఖ అధికారులు స్పందించి, గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించే విధంగా అధికారిక ప్రకటన విడుదల చేయాలని సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఏటీఎం (ఎపిఎం) మీడియా ద్వారా పూర్తి వివరాలు వెల్లడించి, బుక్ కీపర్ల వసూళ్లకు సంబంధించిన నిబంధనలను ప్రజలకు తెలియజేయాలని గ్రూపు సభ్యులు కోరుతున్నారు.

# కరోనా కష్టకాలంలో ప్రాణాలర్పించారు.. నేడు నడిరోడ్డున పడ్డారు!



**నంద్యాల:జూన్=15 ప్రజాజ్యోతి** నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత 20 ఏళ్లుగా, ముఖ్యంగా కరోనా కష్టకాలంలోనూ ప్రాణాలకు తెగించి సేవలందించిన 13 మంది పేద మహిళా శానిటేషన్ కార్మికులను 'పద్మావతి మెడికల్ ఏజెన్సీ' అన్యాయంగా విధుల్లోంచి తొలగించింది. కేవలం 50 ఏళ్లు నిండాయనే నెపంతో తమ పొట్ట కొట్టొద్దంటూ ఆ తల్లులు జిల్లా కేంద్రంలో ఉధృత న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ నిరసనలో ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఒ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుశీలమ్మ, శ్రీనివాసులు మాట్లాడుతూ.. బాధితులకు రావలసిన 7 నెలల బకాయి జీతాలను తక్షణమే చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటానికి ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బాధిత కార్మికులు సరస్వతి, వెంకటేశ్వరమ్మ, సునీత, లక్ష్మీదేవి, లక్ష్మీనరసమ్మ, వెంకటలక్ష్మమ్మ, రవణమ్మ, తులశమ్మ, సులోచన, హరిప్రియ, నాగేంద్రమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# బనగానపల్లె నియోజకవర్గంలో బిఎల్ ఓల ప్రమేయం లేకుండానే దొంగ ఓట్లకు

**శ్రీకారం చుట్టిన టీడీపీ పార్టీకి చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు**

**బనగానపల్లె మండల తహశీల్దార్ కార్యాలయం నందు అనధికారికంగా**

**ఓట్ల నమోదు, తొలగింపు చేస్తున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బంధువులు**



**బనగానపల్లె:జూన్=15 ప్రజాజ్యోతి** గత సోమవారం కలెక్టర్ నిర్వహించే గ్రీవెన్స్ లో పిర్యాదు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కలెక్టర్ గ్రీవెన్స్ లో పిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు...బనగానపల్లె మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ డి ఓ కి పిర్యాదు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఓటర్ల ప్రమేయం లేకుండానే ఓట్ల నమోదు చేస్తున్న టీడీపీ పార్టీ కి చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు తమకు సంబంధం లేకుండానే నమోదు అవుతున్నాయి అంటూ మాజీ ఎమ్మెల్యే కి విన్నపించిన బూత్ లెవెల్ ఆఫీసర్లు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపుకు పన్నాగం పన్నుతున్న కూటమి ప్రభుత్వం యస్ ఐ ఆర్ పక్రియలో అవకతవకలకు పాల్పడితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు.

# కాటసాని నాగార్జున రెడ్డి 9వ వర్ధంతి కి ఘన నివాళులు



**బనగానపల్లె :జూన్=15 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి గారి ఘాట్ వద్ద స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి గారి 9 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బన గానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ.

# ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో తొలి బీటీ పత్తి వంగడం!

## ఆంగ్రూ వ్యవసాయ వర్సిటీ నుంచి 'లాం బీజీ టూ-2208' విడుదల




**నంద్యాల:జూన్=15 ప్రజాజ్యోతి** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రూ) పరిధిలోని లాంఫామ్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం, బీటీ పరిజ్ఞానంతో కూడిన తొలి పత్తి వంగడాన్ని విడుదల చేసింది. ఆంగ్రూ శాస్త్రవేత్తలు రూపొందించిన ఈ వంగడానికి 'లాం బీజీ టూ-2208' (ఆదిత్య బీజీ-2) అని పేరు పెట్టారు. దక్షిణ భారతదేశంలోనే ప్రభుత్వ ఆధ్వ ర్యంలో విడుదలైన తొలి బీటీ పత్తి వంగడం ఇదే కావడం విశేషం. జాతీయ విత్తన విడుదల కమిటీ దీనికి ఆమోదం తెలపడంతో ఇది రైతులకు అందుబాటులోకి వచ్చింది. విత్తనాల లభ్యత: ఈ ఏడాది రైతులకు పరిమితంగా విత్తనాలను పంపిణీ చేసి, వచ్చే ఏడాది నుండి కోరినన్ని విత్తనాలను అందుబాటులోకి తెస్తామని ఆంగ్రూ ఉపకులపతి డాక్టర్ పీవీ సత్యనారాయణ తెలిపారు. కీలక పాత్ర: తొమ్మిదేళ్ల పాటు సుదీర్ఘంగా పరిశోధనలు చేసి, ఈ వంగడాన్ని సృష్టించడంలో శాస్త్రవేత్త డాక్టర్ చాపర రాణి కీలక పాత్ర పోషించారు. ఈ వంగడం యొక్క ప్రత్యేకతలు ఏంటి ప్రైవేటు కంపెనీలు తయారుచేసే విత్తనాలతో పోలిస్తే ఈ కొత్త వంగడం వల్ల రైతులకు ఎన్నో లాభాలు ఉన్నాయి: స్వచ్ఛమైన సూటి రకం: ప్రైవేటు కంపెనీల విత్తనాలు సంకర (హైబ్రిడ్) రకాలు కావడం వల్ల వాటిని ఒకసారి మాత్రమే వాడుకోగలరు. కానీ, లాంఫామ్ సృష్టించిన ఈ వంగడం సూటి రకం కావడంతో, రైతులు పంట నుండి వచ్చిన విత్తనాలను భద్రపరుచుకుని మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. తక్కువ ధర: ప్రైవేటు మార్కెట్ ధరలతో పోలిస్తే చాలా తక్కువ ధరకే దీనిని రైతులకు అందించనున్నారు. వచ్చే ఏడాదికి దీని ధరను నిర్ణయించి మార్కెట్లోకి తీసుకువస్తారు. అధిక దిగుబడి ఀ నాణ్యత: హెక్టారుకు 32-35 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కాయ బరువు, దూది పొడవు ఆశాజనకంగా ఉండటంతో దీనికి భారీ డిమాండ్ ఏర్పడింది. తెగుళ్ల నిరోధకత: ఇది రసం పీల్చే పురుగులను తట్టుకుంటుంది. హైబ్రిడ్ రకాలతో సమానమైన దిగుబడిని ఇస్తూనే, నాణ్యమైన దూదిని ఉత్పత్తి చేయడం దీని ప్రత్యేకత. ప్రస్తుతం ఈ విత్తనం గురించి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల రైతులు కూడా తమకు ఈ విత్తనాలు కావాలని కోరుతున్నారు.

# నూతన బస్ షెల్టర్ ప్రరంబోత్సవం చేసిన ఎంపిడిఓ



**కోవెలకుంట్ల:జూన్ =15 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల అంకాలమ్మ అవరణంలో నూతన బస్ షెల్టర్ ను సోమవారం ఎంపిడిఓ ప్రారంభోత్సవం చేశారు. వృద్ధులు,స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎండలు, వర్షాల సమ యంలో కోవెలకుం ట్లలోని అంకాలమ్మ సెంటర్ లో బస్ షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని. నేను గౌరవ రాష్ట్ర రోడ్లు మరియు భవనముల శాఖ మంత్రి వర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఆ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి గారు, "స్కూల్స్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదు" అని ఆదేశించి గ్రామ పంచాయతీ అధికారుల ద్వారా బస్ షెల్టర్ ఏర్పాటు చేయించడంతో పాటు ఈ రోజు బస్ షెల్టర్ ను ప్రారంభించిన గ్రామ పంచాయతీ అధికారులు మరియు సి ఐ యస్ ఐ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజల సమస్యలపై తక్షణ స్పందన చూపి పరిష్కారం చూపిన గౌరవ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదములు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వానికి అభినందనలు.

# గుంటూరు ఘాటుకు చైనా గండం.. రైతుల గుండెల్లో ఆందోళన



**నంద్యాల:జూన్=15 ప్రజాజ్యోతి** ప్రపంచవ్యాప్తంగా తన ఘాటు రుచితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గుంటూరు మిర్చికి మరోసారి ఎగుమతి గండం ఎదురైంది. పురుగుమందుల అవశేషాలు ఉన్నాయంటూ గుంటూరు జిల్లా నుంచి చైనాకు పంపిన మూడు కంటైనర్ల మిర్చిని అక్కడి అధికారులు వెనక్కి పంపడం రైతులు, వ్యాపారులను కలవరపెడుతోంది. గతంలోనూ ఇదే కారణంతో 60 కంటైనర్ల మిర్చిని చైనా తిరస్కరించగా, వాటిని సముద్రంలో పారబోసిన ఘటన ఇంకా మరువకముందే తాజా పరిణామం చోటుచేసుకుంది. గుంటూరు పేరు ప్రతిష్ఠలను ప్రపంచ మార్కెట్లో నిలబెట్టిన మిర్చికి ఇలాంటి ఘటనలు మచ్చ తెస్తాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎగుమతులు దెబ్బతింటే ధరలు పడిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తమవుతోంది. గుంటూరు మిర్చి ఖ్యాతిని కాపాడాలంటే నాణ్యత ప్రమాణాలు, సేంద్రియ సాగుపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# వేరుశెనగ పంటపై రైతులకు అవగాహన-కే రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు జూన్ 15(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో ని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈరోజు. చీవీజూ పథకం కింద వేరుశెనగ పంటపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించన పొగం కోఆర్డినేటర్ కి రాఘవేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశెనగ పంటకు అనువైన అధిక దిగుబడి రకాల ఎంపిక, భూసార నమూనాల సేకరణ, నేల పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. అలాగే సాగుకు ముందు చేపట్టవలసిన భూమి తయారీ, లోతైన దుక్కి, సమతలీకరణ మరియు సేంద్రియ ఎరువుల వినియోగంపై సూచనలు అందించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన విత్తన రకాల ఎంపికపై అవగాహన కల్పించారు. రైతులు నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మండల వ్యవసాయ అధికారి ఆదోని,రామాంజనేయులు వ్యవసాయ అధికారి, సాయిల్ కన్జర్వేషన్ శాఖ ఆదోని అధికారులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ తోట రవి, తోట గాంధీ



**కాకినాడ జిల్లా జూన్ 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం వీరవరం ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన కొనసాగుతోందని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరవరం టీడీపీ అధ్యక్షులు గొల్లపల్లి సూరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బైక్‌పై కలెక్టరేట్‌కు చేరిన కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల జూన్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి వచ్చే అర్జీలను అధికారులు బాధ్యతతో, చిత్తశుద్ధితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. ఇంధన వనరుల సంరక్షణలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి అయన ద్విచక్ర వాహనంపై హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 167 అర్జీలు స్వీకరించారు. అనంతరం పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ, శాఖల పనితీరుపై డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఐ-గాట్ యాప్ ద్వారా అధికారులు శిక్షణ పొందాలని, పెండింగ్ ఫైళ్లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే ఫైళ్లను సకాలంలో డిస్పోజ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ముగ్గురు జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు.ఈ సందర్భంగా పశుసంవర్థక శాఖ రూపొందించిన పశు సంపదతో గ్రామ సంపద పెంపు పుస్తకాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ లవన్నతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ప్రజాశక్తి చెన్నూరు జూన్15** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోమవారం నుంచి చేపట్టిన ఓటరు జాబితా సర్ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు చెన్నూరు లోని78 బూతులో వైసీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి బి ఎల్ ఓ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామమూర్తి బిఎల్ఓ తో కలిసి ఇంటింటికి సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. 64బూతులు బి ఎల్ ఓ హస్రత్. వారిస్ జాబితా కార్యక్రమంలో పాల్గొన్నారు కూకట్పల్లి బిఎల్ఓ ఎర్రసైన్ నిరంజన్ రెడ్డి బిఎల్ఓ తో కలిసి సర్వే కార్యక్రమం లో పాల్గొన్నారు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబంలో ఎవరైనా చనిపోయినారా, ఇక ఇతర ప్రాంతాలకు వెళ్లారా, 18 సంవత్సరాలు నిండిన . యువతి, యువకులు ఎవరైనా ఉన్నారన్న విషయాలు తెలుసుకోవడంతో పాటు చనిపోయిన ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని తొలగించడం అర్హులైన వారి ఓటరు జాబితాలో చేర్చుకోవడం లాంటి వాటిని వరకు పూర్తి సకారము అందించారు. మాట్లాడుతూ తప్పు ఒప్పులు లేని వాటర్ జాబితాలను తయారు చేయడంలో తాను పూర్తిగా సహక రిస్తామని వైసిపి నాయకులు అన్నట్టు తెలిపారు.

# రైతులందరూ తప్పనిసరిగా తమ ఖాతాకు ఆధార్ లింక్ చేసుకోవాలి

**-------వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్**



**హొళగుంద, జూన్ 15, ప్రజా జ్యోతి న్యూస్** - హొళగుంద మండల పరిధిలోని కొంతమంది రైతుల పొలం ఖాతాలకు ఆధార్ లింకు లేదని,అలాంటి రైతులందరూ తమ పొలం ఖాతా నంబర్లకు ఆధార్ నెంబర్ ను వెంటనే లింక్ చేసుకోవాలని హొళగుంద వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ ఒక ప్రకటనలో కోరారు. పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు.ఆధార్ లింక్ చేసుకోని పక్షంలో పంట నమోదు ప్రక్రియకు ఆటంకం కలిగి ఫలితంగా రైతులు ప్రభుత్వం నుండి అందే వ్యవసాయ లబ్ధిని మరియు సేవలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు..అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల పెట్టుబడి సాయం నిలిచిపోతుందన్నారు.సబ్సిడీపై అందే ఎరువుల పంపిణీ నిలిచిపోతుందనీ తెలిపారు. పంట నష్ట పరిహారానికి సంబంధించిన ఇన్సూరెన్స్ (పంట బీమా) పొందే అవకాశం ఉండదన్నారు.రైతు సంక్షేమ పథకాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారులకు అందాలనే ఉద్దేశంతోనే ఈ నిబంధన అమల్లోకి వచ్చిందని వ్యవసాయ అధికారి తెలిపారు. కావున, హొళగుంద గ్రామ రైతులు ఏ ఒక్కరూ నష్టపోకుండా ఉండేందుకు, వెంటనే తమ ఖాతా నంబర్లకు ఆధార్ అనుసంధానం (లింక్) చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మలేరియా వ్యతిరేక మహోత్సవం 2026,




**డోన్ (ప్రజా జ్యోతి) న్యూస్ జూన్ 15,**నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని చిన్న మల్కాపురం గ్రామంలో మలేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, డాక్టర్స్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్న మల్కాపురం వైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవులు అన్నారు.మలేరియా వ్యతిరేక మాస ఉత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా వ్యాధిలక్షణాలు వ్యాధి వ్యాప్తి చెందుతున్న విధానం వాటి నివారణ చర్యలును గురిం చిప్రజలకు వివరించడం జరిగినది. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిల్వలేకుండా చూసుకోవడం, దోమతెరలు ఉపయోగించడం,చేతులు కుపూర్తిగా దుస్తులు ధరించడం, ఇంటి వద్ద గచ్చులలో నీళ్లు నిల్వలేకుండా చూసుకోవడం, ఇంటి ముందర కాలవలలో మురికి నీళ్లు నిలువ లేకుండా చూసుకోవడం,పరిశుభ్రంగా ఉంచుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి , ఆరోగ్య కార్యకర్తలు ఆనందరావు, వనజ, హైమావతి,ఆశా కార్యకర్తలు వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి రెండేళ్ల విజయోత్సవ సభకు భారీగా తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

**హోళగుంద, జూన్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలులో నిర్వహించిన భారీ విజయోత్సవ సభకు ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో హోళగుంద మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

**ఉత్సాహంగా సాగిన విజయోత్సవ సభ**

కర్నూలు కన్వెన్షన్ సెంటర్ (బైరెడ్డి ఫంక్షన్ హాల్) లో నిర్వహించిన ఈ సభకు హోళగుంద మండల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా చేపట్టిన ప్రజారంజక పాలన, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఈ సందర్భంగా వారు తమ సంపూర్ణ మద్దతును పలికారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, నియోజకవర్గాల అభివృద్ధిలో కార్యకర్తలు మరింత చురుగ్గా పాల్గొనాలని, రాబోయే రోజుల్లో కూటమి



సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సభ ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులుసు ప్రియ వర్షిని కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**రూ. 1,42,818 మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం**

**ఎటపాక టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య చేతుల మీదుగా అందజేత**

**ఎటపాక, జూన్ 15 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎటపాక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య అన్నారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం నందిగామ గ్రామానికి చెందిన పులుసు ప్రియ వర్షిని (తండ్రి సత్యనారాయణ) అనే బాలిక గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సదరు కుటుంబం.. రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కి దరఖాస్తు చేసుకుంది. దీనిపై సానుకూలంగా స్పందించిన కూటమి ప్రభుత్వం బాధితురాలి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,42,818 (లక్షా నలభైరెండు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు) మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం నందిగామ గ్రామంలోని ప్రియ వర్షిని నివాసానికి వెళ్లిన టీడీపీ నాయకులు, మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య చేతుల మీదుగా సదరు చెక్కును ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే శిరీష దేవికి కృతజ్ఞతలు నివేదించింది. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



కార్యక్రమంలో నందిగామ గ్రామ కమిటీ అధ్యక్షులు దొండముడి అంజయ్య, మాజీ ప్రెసిడెంట్ ధర్మా నాయక్, టీడీపీ సీనియర్ నాయకులు చంద్రా రఘు బాబు, పునుగుపాటి స్రవంతి, గోడపర్తి వెంకటేశ్వరావు, బొల్లు కళ్యాణ్, ఎల్లంకి శ్రీను తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# నేటి నుంచే 'సర్' మొదలైన





**సందర్భంగా గొల్లప్రోలులో సర్ ఎన్యుమరేషన్ పత్రాలు పంచిన బిల్వేఓ,బిల్లే ఏ లు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** జులై 14 వరకూ ఇంటింటి సర్వే ఎన్యుమరేషన్ ,నేటి నుంచే మొదలు సర్ కార్యక్రమంలో భాగంగా, గొల్లప్రోలు పట్టణంలో 54బూత్ లో , పత్రాలు ఇస్తూ వివరాలు, చెప్పిన బీఎల్వీ బీ ఎల్ ఏ లు .కూటమిలో నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అత్యంత కీలకమైన ఇంటింటి సర్వే రాష్ట్రంలో సోమవారం నుంచి ప్రారంభం కానుంది. జులై 14 వరకూ నెల రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు (బీఎల్వే) ఇంటింటికీ వెళ్తారని ప్రతి ఓటరుకూ రెండు ఎన్యుమరేషన్ ఫాంలు ఇస్తారు. వాటిలో ఓటరు పేరు, ఫొటో గుర్తింపుకార్డు నంబరు, చిరునామా వివరాలతో పాటు ఓటరు పాత ఫొటో ముద్రించి ఉంటాయి. మిగతా వివరాలను ఓటరు నింపాలి. అందుకు బీఎల్వోలు సహకరిస్తారు. పూర్తిచేసిన ఫాంలను బీఎల్వోలే వచ్చి తీసుకుంటారు. ఈ నెల రోజుల్లో ఎన్యుమరేషన్ ఫాంలు ఇవ్వడానికి, నింపినవాటిని తిరిగి తీసుకోవడానికి మూడుసార్లు బీఎల్వోలు ప్రతి ఇంటికీ వెళ్తారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తిచేసింది. మొత్తం 4.16 కోట్ల ఎన్యుమరేషన్ ఫాంలు ముద్రించింది. 46,397 మంది బీఎల్వోలు ఇందులో పాల్గొంటారు. ఈ ప్రక్రియపై వారికి ఈసీ ఇప్పటికే శిక్షణిచ్చింది.

**ఇప్పటికే 64.6% మ్యాపింగ్ పూర్తి..**

2002 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత జాబితాను పరిశీలించి మ్యాపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,16,18,359 మంది ఓటర్లు ఉండగా వారిలో 2,68,86,239 మందికి (64.6%) 2002లో జరిగిన సర్ ఓటర్ల జాబితాతో ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేశారు. మరో 1,47,32,120 మంది మ్యాపింగ్ కావాల్సి ఉంది. ఓటర్ల జాబితాలో పేరున్నవారు ఎన్యుమరేషన్ ఫాంతో పాటు, 2002 నాటి జాబితాలో వారి లేదా కుటుంబీకుల వివరాలు పొందుపరిచి ఇస్తే చాలు. ఇతర పత్రాలేవీ అక్కర్లేదు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎన్ఏ) ఒక్కొక్కరు గరిష్ఠంగా 50 ధ్రువీకరించిన ఫాంలను

**బీఎల్వోలకు సమర్పించొచ్చు...**

2002 నాటి జాబితాలో మీ పేరుంటే ఆ వివరాలు ఎన్యుమరేషన్ ఫాంలో నింపాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోతే.. మీ తల్లిదండ్రులు లేదా భార్య/భర్త లేదా ఇతరత్రా కుటుంబికులు, సంబంధికుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు నమోదుచేయాలి. వీటితోపాటు పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబరు, తండ్రి/సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య/భర్త పేరు, వారి ఎపిక్ నంబరు (అందుబాటులో ఉంటే) వివరాలు నింపి, కొత్త కలర్ ఫొటోలు అతికించి బీఎల్వోకివ్వాలి. రెండు ఫాంలలో ఒకదానిపై బీఎల్వో సంతకం చేసి దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని భద్రపరుచుకోవాలి.

**జులై 14లోగా తిరిగివ్వాలి...**

పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంలను ఓటర్లు జులై 14లోగా తిరిగి బీఎల్వేలకు సమర్పించాలి. ఈ ఫాంలు వెనక్కి ఇవ్వనివారి పేర్లు జులై 21న విడుదలయ్యే ముసాయిదా జాబితాలో ఉండవు.

ఎన్యుమరేషన్ ఫారాలు వెనక్కి ఇవ్వని ఓటర్లపై బీఎల్వోలు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారు. తెలుసుకున్న కారణాలను పోలింగ్ కేంద్రంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తారు. సరైన విచారణ చేపట్టకుండా, నోటీసు ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించకుండా జాబితా నుంచి ఎవరి ఓట్లూ తొలగించరు. ఈఆర్వో నిర్ణయంపై అభ్యంతరముంటే 15 రోజుల్లోగా జిల్లా మేజిస్ట్రేట్కు, 30 రోజుల్లోగా సీఈఓకు అప్పీలు చేసుకోవచ్చు. 2002 నాటి, ప్రస్తుత ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాల వారీగా 'సీఈవో ఆంధ్ర' వెబ్సైట్లో ఉంటాయి. బీఎల్వోల వద్ద, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల వద్ద లభిస్తాయి. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటరు ఎన్యుమరేషన్ ఫాంను ఆ ఇంటిపెద్ద లేదా ఇతర కుటుంబసభ్యులకు అందజేస్తారు. వారే ఆ ఓటరు వివరాలు నింపి, వారి తరఫున సంతకం చేసి బీఎల్వోకు ఇవ్వాలి.

**సర్వే పూర్తయ్యాక...**

ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. ఆ రోజు నుంచి ఆగస్టు 20 వరకూ క్లెయిమ్లు, అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్తగా ఓటరుగా చేరాలంటే ఫాం–6లో, చిరునామా మార్పునకు ఫాం–8లో, మృతులు, అనర్హుల పేర్లు తొలగింపునకు ఫాం–7లో దరఖాస్తు చేసుకోవాలి. సెప్టెంబరు 18 వరకూ వాటిని పరిశీలించి, అర్హతలు ఉంటే తుది జాబితాలో పేరు చేరుస్తారు. అనర్హులుగా తేలితే తొలగిస్తారు. సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు అని ఆయన పేర్కొన్నారు.

# ఎన్ఆర్ఐ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జూన్ 15 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని హనుమాన్ సర్కిల్ సమీపం లో నూతనంగా ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి కళాశాల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి ఆహ్వానం వరకు గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ విద్యాసంస్థలు రాష్ట్రంలోని అనేక పట్టణాల్లో నాణ్యమైన విద్యను అంది స్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నాయని, ఇప్పుడు గుంతకల్లులో విద్యార్థులకు కూడా ఆ అవకాశం అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ప్రత్యేకంగా ఎన్ ఈ ఈ టి, ఐఐటి–జేఈఈ వంటి పోటీ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యా పకుల బోధన, ఆధునిక సాంకే తికతతో కూడిన డిజిటల్ లెర్నింగ్ విధానాలు ఈ కళాశా ల ప్రత్యేకతలని పేర్కొన్నారు. విద్యార్థులకు ట్యాబు, డిజిటల్ పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన అందించడం వల్ల వారి ప్రతిభ మరింత మెరుగుపడుతుందని అన్నారు. గుంతకల్లు ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

# త్రాగునీటి పైపులు వెయ్యాలని, రోడ్లలోని గుంతలు పూడిచాలని మునిసిపల్ కమిషనరు కి సిపిఐ నాయకులు వినతి



**గుంతకల్లు జూన్ 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ చివరిప్రాంతాలోని భీమరెడ్డి కాలని, ఎర్రచెరువు కాలని, దోని ముక్కల రోడ్లు, (ఇందిరమ్మకాలని) వాల్మీకి సర్కిల్ నుండి. ఆర్ డి టి= ఆఫీస్ వరకు, సిఐటియు కాలని, రామిరెడ్డి కాలని, భీమలింగ్గేశ్వస్వామి దేవాలయము, సరస్వతి కాలని వెనుక బాగం, ఏపీజే అబ్దుల్ కలాం కాలని, రాజ హంస కాలని, సంతోష నగర్ కాలనీలకు ప్రధాన రహదారులకు రోడ్లు, నూతన త్రాగునీటి పైపులు వేయాలని, పట్టణంలో రోడ్లో ఉన్న గుంతలను పూడిచాలని సిపిఐ గుంతకల్లు పట్టణ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఎయిర్టెల్ వైర్ల కోసం గుంతలు త్రవ్వి ,కోన్ని చోట్ల రహదారుల్లో అతి పెద్ద వాహనాలు రావ దంవల్ల గుంతలు ఏర్పడినాయి, ఈ సమస్య ను పదిరోజుల క్రితం మీ దృష్టికి తీసుకు రావడం జరిగింది. సమస్యను పరిష్కశిస్తామని మీరు వారంలో చేస్తాము అని హమియిచ్చారు. కాని నేటి పరిష్కరించలేదు. మరోసారి మిదృష్టికి తీసుకొని వస్తున్నా ము. ఇప్పటికి మీరు పట్టించు కొకపోతే పట్టణ సిపిఐ పార్టీ సమితి ఆధ్వరంలో గుంతల దగ్గర ఆందోళనలు చేస్తాము అని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ సహాయ కార్యదర్శి మురళీకృష్ణ ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య సహాయ కార్యదర్శి మల్లయ్య సిపిఐ నాయకులు దేవేంద్ర దాసరి శ్రీనివాసులు పుల్లయ్య పాల్గొన్నారు.

# తాలీమ్-ఎ-హునర్ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థి శాలి. సక్లైన్...!



**హోళగుంద, జూన్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –** ముస్లిం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తాలీమ్–ఎ–హునర్' పథకం మెరిట్ పరీక్షల్లో స్థానిక మండల కేంద్రానికి చెందిన శాలి.మస్తాన్,శాలి.సైనాజ్ దంపతుల కుమారుడు శాలి. సక్లైన్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి, ఉన్నత చదువులకు అర్హత సాధించడంతో విద్యార్థిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.ఇటీవల జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఫరూక్ చేతులమీదుగా సక్లైన్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ ఘనత9 సాధించినందుకు విద్యార్థి తల్లిదండ్రులతో పాటు, అతను చదివిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు ప్రముఖ కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత ఇంటర్మీడియట్ చదువుతో పాటు జేఈఈ, నీట్ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తారు.ఈ పథకం కింద ప్రభుత్వం ఒక్కో విద్యార్థి చదువు కోసం సుమారు రూ. 2 లక్షల వరకు వెచ్చించనుంది. ప్రభుత్వం కల్పించిన ఇంతటి గొప్ప అవకాశాన్ని శాలి. సక్లైన్ తన ప్రతిభతో సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.శాలి.సక్లైన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని మండల ప్రజలు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# రైల్లో దోపిడీ యత్నం - పోలీసుల కాల్పులతో పరారైన దుండగులు

సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను చైన్ లాగి నిలిపివేత - 10 బృందాలతో ముమ్మర గాలింపు



**బాపట్ల జూన్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అర్ధరాత్రి ప్రయాణికులు గాఢ నిద్రలో ఉండగా సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ యత్నం కలకలం రేపింది. బాపట్ల--అప్పికట్ల రైల్వే స్టేషన్ల మధ్య చైన్ లాగి రైలును నిలిపివేసిన దుండగులు ఎస్-3, ఎస్-6 బోగీల్లో చోరీకి పాల్పడేందుకు ప్రయత్నించారు. అయితే ఎస్కార్ట్ సిబ్బంది, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగడంతో దుండగుల యత్నం పూర్తిగా సఫలం కాలేదు. చెన్నై నుంచి విజయవాడకు వెళ్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం అర్ధరాత్రి 1.10 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పికట్ల సమీపంలోని కేవీ పాలెం వద్ద చైన్ లాగి రైలును నిలిపివేసిన దుండగులు ప్రయాణికులను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న జిల్లా ఏఆర్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దుండగులను హెచ్చరిస్తూ తొమ్మిది రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో ప్రాణభయంతో వారు సమీప పొలాల గుండా పరారయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైలు నిలిచిన ప్రాంతంతో పాటు దుండగులు పారిపోయిన మార్గాలను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పరిసర గ్రామాలు, నిర్మానుష్య ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టి అనుమానితులను గుర్తించాలని ఆదేశించారు. ప్రాథమిక విచారణలో ఏడుగురికి పైగా వ్యక్తులు ఈ దోపిడీ యత్నంలో పాల్గొన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. నిందితుల కోసం పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బాపట్ల పట్టణ పరిసర ప్రాంతంలో ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. దోపిడీ యత్నం, పోలీసుల కాల్పులు, నిందితుల పరార్‌తో బాపట్ల రైల్వే పరిధిలో ఒక్కసారిగా ఉత్కంఠ వాతావరణం నెలకొంది

# డ్రంక్ అండ్ డ్రైవ్లో 5 గురికి జైలు,ఇద్దరికి రూ.10 వేల జరిమానా-ఎస్సై జి సతీష్ కుమార్



**కాకినాడ జిల్లా జూన్ 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఏడుగురిపై కోర్టు శిక్షలు విధించిందని ఎస్సై జి సతీష్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలు, పెద్దాపురం డీఎస్పీ ఎ బి జి తిలక్ సూచనల మేరకు జగ్గంపేట సీఐ బి తిరుపతిరావు ఆధ్వర్యంలో కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఏడుగురిని సోమవారం కోర్టులో హాజరు పరచగా, ప్రత్తిపాడు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె శారదామణి విచారణ అనంతరం ఇద్దరికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధించారు. మరో నలుగురికి ఐదు రోజుల జైలు శిక్ష, ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం కలిగే ప్రమాదాలు సంభవిస్తాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై జి. సతీష్ కుమార్ హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని సూచించారు.

# హెల్మెట్ తప్పనిసరి, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్



**కాకినాడ జూన్ 15( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు భద్రతా నిబంధనలతో పాటు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కాకినాడ మెయిన్‌రోడ్డులో సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్లతో వాహనాలు నడిపించడం, బైక్ స్టంట్లు వంటి ప్రమాదకర చర్యల వల్ల జరిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. జీబ్రా లైన్లు లేని ప్రాంతాల్లో రహదారిని సురక్షితంగా దాటే విధానం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదనే అంశాలను వివరించారు. రోడ్డు ప్రమాద బాధితులకు రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్ నివారణపై కూడా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాలు, నకిలీ రుణాల ఉచ్చులు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్టులపై ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 112, సైబర్ ఫిర్యాదుల కోసం 1930, మహిళల సహాయానికి 1972 నంబర్లను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు, గిరిజనులు, దళితులకు అత్యున్నత గౌరవం కల్పించిన ఘనత మోదీ ప్రభుత్వానిదే: పాయం వెంకయ్య

**అట్టడుగు వర్గాలకు అత్యున్నత గౌరవం... రాష్ట్రపతి పదవులతో చరిత్ర సృష్టించిన మోదీ ప్రభుత్వం: పాయ వెంకయ్య**



**కూనవరం జూన్ 15 ప్రజాజ్యోతి** కూనవరం మండలం పెద్దార్కూర్ గ్రామంలో ఉపాధి కూలీలను ఉద్దేశించి నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం గత పన్నెండు సంవత్సరాలుగా దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, గిరిజనులు, దళితులు మరియు అట్టడుగు వర్గాల సాధికారత కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎన్నో దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తులను దేశ అత్యున్నత రాజ్యాంగ పదవులకు ఎంపిక చేసి గౌరవించిన ఘనత భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా నియమించడం ద్వారా సామాజిక న్యాయం పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించిందని అన్నారు. అలాగే గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్మును దేశ రాష్ట్రపతిగా ఎన్నుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది గిరిజనులకు గౌరవం, గుర్తింపు తీసుకొచ్చిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితం కాకుండా పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, గిరిజనులు, దళితుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, మౌలిక సదుపాయాల విస్తరణ, సామాజిక భద్రత వంటి రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి కార్యక్ర ́మాలను అమలు చేస్తోందని, సమాజంలోని అట్టడుగు వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పిం చడంలో కట్టుబడి ఉందని పాయం వెంకయ్య అన్నారు. ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయాలు నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికే సాధ్యమయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు పూనెం సురేష్, చిచ్చటి ప్రసాద్, పాయం వెంకన్నబాబు, మడకం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ అధికారిక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన వైకుంఠం జ్యోతి అభివృద్ధి కార్యక్రమాలు

**హోళగుందలోని వాల్మీకి సర్కిల్ రహదారి నిర్మాణానికి విశేష స్పందన..!**

**హోళగుంద మండలంలో జోరందుకున్న అభివృద్ధి పనులు**

**టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కి మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు**

**హోళగుంద, జూన్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల పరిధిలో ప్రజల చిరకాల స్వప్నాలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులు శరవేగంగా దూసుకుపోతున్నాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలకు స్థానిక ప్రజల నుండి బ్రహ్మరథం పడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా హోళగుంద మండలంలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు నియోజకవర్గంలో విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన అభివృద్ధి:**

ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నియోజకవర్గంలో నలుమూలలా అందిస్తున్న ప్రగతి ఫలాలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు సామాజిక మాధ్యమాల్లో ప్రముఖంగా ప్రస్తావించాయి.

ఈ నేపథ్యంలో సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ అధికారిక ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మరియు ట్విట్టర్ (ఎ) హ్యాండిల్స్‌లో వైకుంఠం జ్యోతి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేక పోస్టుల ద్వారా అభినందిస్తూ ప్రచురించారు.

**హోళగుంద వాల్మీకి సర్కిల్ రహదారికి మహర్దశ:**

ఈ పనులన్నింటిలోనూ హోళగుంద వాల్మీకి సర్కిల్ రహదారి అభివృద్ధి పనుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, స్థానికుల సౌకర్యార్థం ఈ రహదారి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా, ఈ ప్రాంత రూపురేఖలను మార్చేలా ఈ పనులు జరుగుతున్నాయి.




**ప్రజల హర్షం**

చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాల్మీకి సర్కిల్ రహదారి సమస్యను ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించడం సంతోషకరమని, ఈ అభివృద్ధి చర్యల వల్ల తమ ప్రయాణ కష్టాలు తీరాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఆదోని రోడ్డు ను నిర్మాణం పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయి. ప్రజల ప్రాథమిక అవసరాలే ధ్యేయంగా, నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ శ్రీమతి వైకుంఠం జ్యోతి ముందుకు సాగుతున్న తీరు పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ ప్రగతి ప్రస్థానం ఇలాగే కొనసాగుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# చింతలచెరువు గ్రామంలో వైభవంగా మండల ప్రతిష్ఠా మహోత్సవం







**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.......**

**చాగలమర్రి , జూన్ 15( ప్రజా జ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చింతలచెరువు గ్రామంలో శివాలయం 41వ రోజు ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శ్రీనివాస శర్మ ఆధ్వర్యములో గణపతి పూజ , పుణ్యాః వాచనము , నవగ్రహ ఆరాధన , ప్రధాన కలశారాధన , స్వామి వార్లకు పంచామృత అభిషేకం , తదనంతర హోమం , పూర్ణాహుతి , కలశ జల ప్రోక్షణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ శర్మ , చరణ్ శర్మ , జయ సింహా రెడ్డి ధర్మపత్ని సుకన్య , బత్తల రామసుబ్బయ్య ధర్మపత్ని రామసుబ్బమ్మ , శ్రీనివాస్ రెడ్డి ధర్మపత్ని భారతి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# శారదా వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం పొట్లాలు పంపిణీ

**--వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహణ**



**కాకినాడ జిల్లా జూన్ 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు పాదాలమ్మ గుడి వద్ద ఉన్న శారదా వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో వక్కలంక రమాకాంత్ భార్య వక్కలంక సత్య జ్ఞాపకార్థంగా సుమారు 30 మందికి భోజనం పొట్లాలను ఆర్థిక సాయంతో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఎవరైనా పెళ్లిరోజు, పుట్టినరోజు తదితర కార్యక్రమాలు ఏమైనా ఉంటే మా సంస్థ ద్వారా వృద్ధులకు, అనాధలకు దాతల ఆర్థిక సహకారంతో భోజనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు సారా శ్రీను, దాసరి కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ లో అప్రమత్తంగా ఉండాలి

- ప్రతీ అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండాలి
- ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ లో ఇంటింటా సర్వే అత్యంత కీలకం
- అందరూ సమన్వయంతో పనిచేయాలి - ప్రజాస్వామ్యానికి ఓటరు జాబితా మూలాస్తంభం
- రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఓటు విలువైనది - ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమే - వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** ప్రజాస్వామ్యానికి ఓటరు జాబితా మూలస్తంభం అని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు అన్నారు. పొందూరు మండలం తోలాపి గ్రామ సచివాలయంలో బూత్ నెంబర్ 138,139,140 పై ఆయన మాట్లాడారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్. ఐ.ఆర్) ప్రక్రియ లో భాగంగా ఇంటింటి సర్వే అత్యంత కీలకమైనదన్నారు. ఈ ప్రక్రియా ద్వారా కొత్తగా అర్హత పొందిన ఓటర్లను నమోదు చేయడంతో పాటు ,చిరునామా మార్పులు ,మరణించిన వారి వివరాలు ,ద్వంద్వ నమోదు వంటి అంశాలను గుర్తించి జాబితాను మరింత పారదర్శకంగా , ఖచ్చితంగా రూపొందించవచ్చునని తెలిపారు. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, భారత ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియలో సుమారు 91 లక్షల మంది ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారన్నారు. తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు భారత ఎన్నికల సంఘం ప్రచురించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం, సుమారు 74 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించారని తెలిపారు. బూత్ లెవెల్ పై బి.ఎల్. ఏ లకు పూర్తిగా దృష్టి పెట్టాలని సూచించారు . బూత్ లెవెల్ లో అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ,ముఖ్యంగా బూత్ నెంబర్లు 138,139,140 పరిధిలో ప్రతీ ఇంటిని సందర్శించి ,అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు ,బూత్ లెవెల్ ఏజెంట్లు ,సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ఓటర్ జాబితా లోపరహితంగా రూపొందుతుందని తెలిపారు. ప్రతీ బి.ఎల్. ఏ తమ బూత్ పరిధి లోని ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ,ఎవరైనా అర్హులైన ఓటర్లు జాబితా నుండి తప్పిపోయిన వెంటనే గుర్తించి నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఓటు విలువైనది అని , ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని అన్నారు. పార్టీ నాయకులు , కార్యకర్తలు ,బి.ఎల్. ఏ లు గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి , ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బి.ఎల్.ఓ) , బూత్ లెవల్ ఏజెంట్లు (బి.ఎల్. ఏ) లు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చిన నిధులు రైల్వే అభివృద్ధికి వాడకుండా నిలుపుదల చేయాలి



**గుంతకల్లు జూన్ 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను ప్రజలకు మౌలిక వసతులకు ఖర్చు పెట్టకుండా రైల్వే అభివృద్ధి పనులకు 5 కోట్ల రూపాయలను మళ్ళించడా న్ని నిలుపుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కి మెమోరాండాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపాలిటీలో 37 వార్డుల నుండి ఇంటి పన్ను, కొళాయి పన్ను, టౌన్ ప్లానింగ్ పర్మిషన్ ద్వారా వివిధ రకాల పన్నుల ద్వారా ప్రతి సంవత్సరం ప్రజ ల నుండి కోట్ల రూపాయలను వసూలు చేయడం జరుగుతు న్నది. ఈ నిధులను పట్టణ అభివృద్ధికి వివిధ కాలనీలలో ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఉపయోగించా లి, కానీ మునిసిపల్ అధికారు లు స్పెషల్ ఆఫీసర్ అనాలోచి త నిర్ణయాల వలన గుంతక ల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలకు మౌలిక సదుపాయా లను కల్పించడంలో పూర్తి వైఫల్యం చెందినారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చిన నిధులు ( జనరల్ ఫండ్ నిధులను) స్థానిక అవసరాలకు వివిధ కాలనీల లో రోడ్లు కాలువలు మంచినీ టి పైపులైన్లకు వీధి దీపాలకు పార్కుల డెవలప్మెంట్ కు అత్యవసర అభివృద్ధి కి ఖర్చు పెట్టవలసి ఉన్నది. కానీ జనర ల్ ఫండ్ నిధులన్నిటిని పట్టణం లోని ధర్మవరం రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి రోడ్డు నిర్మా ణానికి అక్కడ స్థలాలను కోల్పోతున్న 11 మంది ప్రజలకు మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులను మళ్లించి రైల్వే మ్యాచింగ్ గ్రాండ్ కు ఇవ్వడాని పట్టణ పౌర సమాజం పూర్తిగా వ్యతిరేకించడం జరుగుతు న్నది. కావున రైల్వే మ్యాచింగ్ గ్రాంట్ కు నిధులు అవసరమై తే ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేయించాలి గాని మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులను ఉపయోగించడం వలన పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడినది దీనివలన పట్టణములో ఎక్కడ చూసినా వివిధ కాలనీలలో రోడ్లు డ్రైనే జీ మంచినీటి అవసరాలను నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడడం జరుగుతు న్నది. పట్టణ శివారు ప్రాంతా ల్లో నివసించు ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించమని అనేకసార్లు అర్జీలు ఇచ్చిన స్పందించని అధికారులు మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి జనరల్ ఫండ్ నిధులను మరలించడం అంటే చట్టానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడమే అవుతుందని తెలుపుతున్నాము. ఇప్పటికై నా అధికారులు తమ తప్పు లను పొరపాట్లను పరిశీలిం చుకుని వెంటనే రైల్వే మ్యా చింగ్ గ్రాంట్ కు ఇవ్వదలచిన నిధులను ఇవ్వకుండా నిలు పుదల చేసి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి అండ ర్ బ్రిడ్జి రైల్వే నిర్మాణానికి నిధులను మంజూరు చేయిం చే విధంగా చర్యలు తీసుకోవా ల్సిందిగా తమరిని కోరుచు న్నాము లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ సభ్యులు రామాంజనే యులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు జూన్ 15:ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) జి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పరిధిలోని రాయవరం సెంటర్‌లో సోమవారం సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

### ప్రలోభాలకు లొంగవద్దు

ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లు, సోషల్ మీడియా ప్రకటనలు, పార్ట్ టైమ్ ఉద్యోగాలు, భారీ లాభాలు తెచ్చిపెట్టే పెట్టుబడుల పేరుతో కేటుగాళ్లు అమాయకులను వల వేస్తున్నారని సీఐ హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్లు, అసాధారణ ఆఫర్లు చూపిస్తూ నకిలీ షాపింగ్ వెబ్‌సైట్లతో మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి నకిలీ ప్రకటనలను చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు.

### రహస్యాలు పంచుకోవద్దు

ప్రజలు ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్లు, గుర్తింపు పొందిన యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని సీఐ స్పష్టం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దన్నారు. మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ప్యూ)లు, ఏటీఎం లేదా డెబిట్, క్రెడిట్ కార్డుల రహస్య నంబర్లను ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు.

### 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయండి

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా కేంద్ర ప్రభుత్వ అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సీఐ శ్రీనివాస్ తెలిపారు. బాధితులు ఎంత త్వరగా స్పందించి ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న డబ్బును తిరిగి రికవరీ చేసే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రజల అప్రమత్తత, పోలీసుల సహకారంతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గాయపడిన ఇద్దరు యువకులకు మురళీ రాజు ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా జూన్ 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందుతున్న మోరుకుర్తి ఉదయ్ కిరణ్, పోలిశెట్టి సత్తిబాబును వైఎస్సార్‌సీపీ నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు సోమవారం పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్,సత్తిబాబులకు చెరో రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని కుటుంబాలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పోతులూరు సర్పంచ్ బొండు రాంబాబు,వైసీపీ సీనియర్ నాయకులు శెట్టి సత్తిబాబు,చెక్కపల్లి నాగేశ్వరరావు, మాజీ వైస్ సర్పంచ్ పంచాది చంటిబాబు,తలారి రాజుబాబు, ఎలుగుబంటి బాబ్జి,ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు,చెక్కపల్లి బుజ్జిబాబు,రేఖా కృష్ణార్జున,చిన్నం వెంకటేష్,రాయుడు ఎలీషా,శివకోటి ప్రసాద్,బొండు యోహాను,బొండు కృష్ణ,పొట్టూరి పెద్ద అప్పారావు,రాయుడు శ్రీను, రేఖా బాబురావు,శ్రీపతి నాగేశ్వరరావు,వక్కు సత్తిబాబు,దేవరపు బుజ్జి,బొండు నాగేశ్వరరావు,నాగులపల్లి వీరబాబు, మాది రూబెన్,జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య,నానిపల్లి వెంకన్న తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆముదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి సరుబుజ్జిలి, బూర్జ శ్రీకాకుళం మండలాలలో సోమవారం పలు పరామర్శలలో మాజీ స్పీకర్,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ,శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. సరుబుజ్జిలి మండలం షలాంత్రి గ్రామంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కోవిలాపు చంద్రశేఖర్ మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందారు. రాయవలస గ్రామంలో బొంగు త్రినాదమ్మ ఇటీవల మృతి చెందారు. బూర్జ మండలం ఉప్పినివలస పంచాయతీ పరిధిలోని కోణం పేట గ్రామంలో ఎర్రగడ్డ అప్పయ్య ప్రమాదవశాత్తు కందిరీగల దాడిలో మృతి చెందారు. అదేవిధంగా సరుబుజ్జిలి మండలం కూన జమ్మన్నపేట గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు దవల రామారావు భార్య లక్ష్మి ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తమ్మినేని మృతదేహం వద్దకు చేరుకుని మృతదేహం పై పూలమాలు నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయా కుటుంబాలను తమ్మినేని సీతారాం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముమ్మరం: మున్సిపల్ కమిషనర్ డి. హరిప్రసాద్

వ్యర్థాల వర్గీకరణ, మార్కెట్ పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు





**బేతంచెర్ల, జూన్ 15,(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం బేతంచెర్ల నగర పంచాయతీలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో వారంలో వ్యర్థాల వర్గీకరణ, మార్కెట్లు మరియు వాణిజ్య ప్రాంతాల పరిశు భ్రతపై కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. హరి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటి, వ్యాపార సంస్థలో ఉత్పత్తి అయ్యే చెత్తను తప్పనిసరిగా తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయాలని ఆయన సూచించారు. తడి చెత్తను నగర పంచాయతీ వాహనాలకు ఇవ్వకుండా, ఆయా ప్రాంగణాల్లోనే శాస్త్రీయ పద్ధతుల్లో కంపోస్టింగ్ ద్వారా ప్రాసెస్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణానికి హానికరమైన సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని, ఇకపై నిబంధనల ప్రకారం వేరు చేసిన పొడి చెత్తను మాత్రమే మున్సిపల్ వాహనాలు సేకరిస్తాయని దుకాణదారులకు స్పష్టం చేశారు.పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్లు, ఫంక్షన్ హాళ్లు, కళ్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు తడి వ్యర్థాలను స్వయంగా ప్రాసెస్ చేసి, ప్లాస్టిక్ రహిత పొడి వ్యర్థాలను మాత్రమే పురపాలక సిబ్బందికి అందించాలని సూచించారు.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో భాగంగా బేతంచెర్లను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ చెత్త వర్గీకరణపై పూర్తి అవగాహన కలిగి మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# దివ్యాంగుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలి

వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులువంగిమల్ల రంగారెడ్డి.



**రాయచోటి జూన్ 15 ప్రజా జ్యోతి** నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దివ్యాంగులకు అవసరమైన పరిహారాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగమల్ల రంగారెడ్డి, దివ్యాంగులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి దివ్యాంగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమంకోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, గతంలో లేనివిధంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. అయినప్పటికి దివ్యాంగుల జీవితాల్లో మరింత ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు అదనపు చర్యలు అవసరమని పేర్కొన్నారు.దివ్యాంగుల కుటుంబాల్లో ఉన్నటువంటి చదువుకున్న యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్వయం ఉపాధి పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రంగారెడ్డి కోరారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో దివ్యాంగులకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటుచేసి, అందులో గృహాలు, రహదారులు, తాగునీరు, ఆరోగ్య సదుపాయాలు, కమ్యూనిటి హాళ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దివ్యాంగులకు అందుతున్న పెన్షన్లు, ఉపకరణాలు, విద్యా సౌకర్యాలు, రుణ పథకాలు మరింత విస్తృతంగా అమలు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో దివ్యాంగులకు అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని కూడా కోరారు. వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి స్పందిస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో దివ్యాంగులకు వారి వారి అవసరాలకు తగిన పరిహారాలు పంపిణీ చేయడంతోపాటు వారి సమస్యలు, అవసరాలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు దివ్యాంగులకు సూచించారు.

# అంగరంగ వైభవంగా గుంతకల్ పట్టణంలో ఎన్ఆర్ఐ కళాశాల ప్రారంభోత్సవం

హాజరైన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు జూన్ 15 )ప్రజా జ్యోతి):** పట్టణంలోని హనుమాన్ సర్కిల్ ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ కళాశాల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో ప్రారంభించిన ఎన్నారై కళాశాల గుంతకల్లు కి రావడం సంతోషకరమని. నేటి పోటీ ప్రపంచంలో విద్యా ర్థులు అత్యుత్తమ విద్యను అభ్యసించడం ఎంతో అవస రమన్నారు. మా గుంతకల్లు పట్టణంలో కూడా నగరాలకు ఏమాత్రం తీసిపోని విద్యా సదుపాయాలు అందుబాటు లోకి రావడం అభినందనీయ మని వ్యాఖ్యానించారు. విద్యార్థులలో జ్ఞానంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొం దించేందుకు విద్యాసంస్థలు కృషి చేయాలని యాజమా న్యాన్ని కోరారు. ఈ వేడుకలలో గుంతకల్లు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బండి శేఖర్, సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, మైనారిటీ నాయకుడు దాదు, చికెన్ మధు, మంజునాథ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్లక్ష్యం పైఅధికారుల పై ఎంజీఆర్ ఆగ్రహం.



ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నంలో నిర్మాణంలో ఉన్న రైల్వే ఫ్లైఓవర్‌కు ఆనుకొని ఉన్న జాతీయ రహదారి అధ్వాన స్థితికి చేరుకోవడంతో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంబంధిత హైవే మరియు నిర్మాణ సంస్థ అధికారులను పిలిపించి పరిస్థితిపై సమీక్ష నిర్వ హించారు. ఆంధ్రప్రదేశ్-- ఒడిశా రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా పాతపట్నం రైల్వే గేట్‌తో పాటు స్థానిక ఆరాధ్యదైవం నీలమణి దుర్గమ్మ ఆల యం పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిన నిధులకు అదనంగా రూ.15 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధుల మంజూరులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేసిన కృషి కీలక పాత్ర పోషించిందని స్థానిక ప్రజలు, నాయకులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా అమ్మవారి ఆలయం, రైల్వే ఫ్లైఓవర్ పరిసర ప్రాంతాల్లో రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా అధికా రులతో మాట్లాడి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ని యోజకవర్గ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికావడాన్ని సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించి రహదారిని మరమ్మతు చేసి ప్రజలకు మెరు గైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులను పిల్లలు ఆదరించాలి



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 15.** యవ్వనదశ లో తన శక్తి యుక్తులు అన్నిటిని తమపిల్లల ఎదుగుదల కే వెచ్చించి తమ సుఖ సంతోషాలు ఆ పిల్లల ఉన్నతిలో చూసుకొని మురిసిపోయిన తల్లిదండ్రులు వృద్ధాప్యం లో తమ పిల్లల ఆదరణ కు కరువై పోతున్నారని, వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులను పిల్లలు ఆదరణతో చూడాలని సీనియర్ సిటీజెన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల వేదింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా ఇంట్లో, సమాజం లో వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, దూషణ, శారీరక, మానసిక లైంగిక వేధింపులు మరియు ఆర్థిక దుర్వినియోగం లాంటివి వివిధ రూపాలలో నిత్యం జరుగుచున్నందున వయో వృద్ధుల భద్రత, శ్రేయస్సు దృష్ట్యా వేధింపులు నివారణ కు తగుచర్యలు తీసుకొనాలని కోరుతూ సీనియర్ సిటీజెన్స్ సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం పాలకొల్లు పట్టణం లో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తహసీల్దార్ యడ్ల దుర్గా కిషోర్ కు వినతిపత్రం అందచేశారు. మరొక వినతి పత్రం అందచేసి జిల్లా కలెక్టర్ కు పంపించాలని కోరారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ ఆరు పదులు వయసు దాటిన తరువాత అనారోగ్యం పాలయినా, ఆర్థిక ఇబ్బందులు వచ్చినా అందరూ ఉన్నా ఎవరూ లేని అనాదలుగా మారుతున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా వారి జీవితాలు దయనీయంగా మారుతున్నాయని వారిని వెలివేసినట్లు చూడవద్దని వారికి హక్కులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి జి. ఎస్. ఎన్. మూర్తి కోశాధికారి డా. పేరిచర్ల సత్య ప్రతాప్ రాజు, ముక్కు బాబు, సలాది సత్యనారాయణ మూర్తి, అనిశెట్టి బొజ్జబాబు, కానూరి ప్రభాకర్ జి బాబు, మల్లుల సురేష్ కంచర్ల సూర్య నారాయణ (గౌరి) కంచి సత్యనారాయణ,పిల్లా బాలాజీ గోపరాజు శేష సత్య నారాయణ( గోపి) కొండ్రేడ్డి సూరిబాబు, గుడాల శ్రీనివాస్, మాఘం బాల కొండలరావు, అత్యం ఆదిశేషారావు, అడ్డాలవాసుదేవ రావు,అల్లూరి లక్ష్మి పతి రాజు, గుబ్బలసత్యనారాయణ, యర్రమిల్లి నరసింహరావు, గెద్దాడ పనీంద్రుడు, గోడి మోహన రావు,గంజి రామారావు శ్రీమతి వి. పాలేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

కొత్త రహదారుల ఏర్పాటుతో ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి
ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు
నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్








**సరుబుజ్జిలి ప్రజాజ్యోతి న్యూస్ :**గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, రూ.6 కోట్ల 20 లక్షల నిధులతో నిర్మించిన పలు బీటీ, సీసీ రహదారులను ఆయన రవికుమార్ ప్రారంభించారు .సరుబుజ్జిలి మండలంలోని పెద్దపాలెం గ్రామపంచాయతీలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ, బీటీ రహదారులను ప్రారంభించారు. అలాగే షలంత్రి గ్రామపంచాయతీ పరిధి లోని చిన్నసలంత్రీ గ్రామంలో రూ.2 కోట్ల 90 లక్షలతో నిర్మించిన బీటీ రహదారులను ప్రారంభం చేశారు. వీటితో పాటు కొత్తకోట ఏబీ రోడ్ నుంచి చిగురువలస పంచాయతీ పరిధిలోని బక్రీపేట గ్రామానికి రూ.81 లక్షలతో నిర్మించిన బీటీ రహదారిని కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల అభి వృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.కొత్త రహదారు ల నిర్మాణంతో ప్రజల ప్రయా ణ సౌకర్యాలు మెరుగుపడట మే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని పేర్కొన్నారు.ప్రజ ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తూ ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం లో నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామాల్లో నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ కిల్లి లక్ష్మణరావు కిల్లి సిద్ధార్థ తర్లాడ సురేంద్ర లావాటి పూర్ణ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గాడ శివాలయంలో వైభవంగా 'సోమావతి అమావాస్య' ప్రత్యేక పూజలు

భక్తుల పోటెత్తు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిధిలోని దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం, శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమారామ లింగేశ్వరస్వామి వారి ఆలయంలో సోమావతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారంతో కూడిన అమావాస్య రావడం అత్యంత విశిష్టమైనది కావడంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### 11 రకాల ద్రవ్యాలతో మహా అభిషేకం

ఈ విశేష పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరుల ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ, స్వామి వారికి పంచామృతాలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చెరుకు రసం, కొబ్బరినీరు, భస్మం, సుగంధ జలాలతో సహా మొత్తం 11 రకాల విశేష ద్రవ్యములతో మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, హరహర మహాదేవ శంభో శంకర స్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

### భస్మధారణ అలంకరణ - నీరాజనాలు

అభిషేకానంతరం స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో, నయన మనోహరంగా విశేష భస్మధారణతో అలంకరించారు. అనంత రం స్వామి వారికి ధూప, దీప, నీరాజన హారతులు ఇచ్చి, మంత్రపుష్పాలు సమర్పించారు. స్వామివారి అలంకార రూపా న్ని దర్శించుకోవడానికి భక్తులు ఎంతో ఆసక్తి చూపించారు.

### --ప్రసాద వితరణ

ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు, శివభక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. సోమావతి అమావాస్య నాడు శివుడిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగి, పుణ్యఫలం దక్కుతుందని భక్తులు తమ నమ్మకాన్ని వ్యక్తపరిచారు.

# ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

ప్రతీ అర్హుడైనా ఓటరు పేరు జాబితాలో ఉండాలి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైనది

బూత్ లెవెల్ అధికారులు , పార్టీ బూత్ ఇంచార్జిలు సమన్వయంతో పనిచేయాలి

పొరపాట్లకు తావు లేకుండా వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టాలి

ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ ప్రజాజ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్. ఐ.ఆర్ ) ఓటర్ వెరిఫికేషన్ సక్రమంగా , పారదర్శకంగా నిర్వహించాలని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు 57 వ డివిజన్ బూత్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ సర్వే కార్యక్రమం గురించి వివరించి సూచనలు ,సలహాలు అందజేసి ఓటర్ లిస్ట్ ను బూత్ ఇంచార్జీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలు ఖచ్చితంగా ,పారదర్శకంగా ఉండటం ఎన్నికల వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. ప్రతీ అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ,అనర్హుల పేర్లను తొలగించాలని తెలిపారు. బూత్ ఇంచార్జిలు పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం తో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఓటర్ల వివరాల సేకరణలో ఎటువంటి రాజకీయ పక్షపాతం లేకుండా ,నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత పేర్లు నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అలాగే మరణించినవారు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 57,58 డివిజన్ల క్లస్టర్లు తారక రామారావు డివిజన్ అధ్యక్షులు కబీర్ కనకారావు బోని నాని తిరుపతి సత్యన్నారాయణ

# ఉత్తరాంధ్ర ప్రజల 30 ఏళ్ళ కల సాకారం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, ఆత్మగౌరవ పోరాటానికి ప్రతితగా నిలిచిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి విశాఖపట్నం రైల్వే డివిజన్ అధికారికంగా చేరడంతో పాతపట్నం రైల్వే స్టేషన్ దగ్గర జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు తో పాటు పాతపట్నం మండల బిజెపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ జోన్ రావడానికి ఉత్తరాంధ్ర కూటమి నాయకుల కృషిఎంతో ఉంది అని,ఒడిశా లోని ఖుర్దా రోడ్ డివిజన్ పరిధి నుండి విశాఖపట్నం డివిజన్ కు మార్పు చెందడం వలన ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యలకు త్వరితగతిన పరిస్కారం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైల్వే గేట్లు,అండర్ పాస్, ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై స్థానిక అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాతపట్నం మండల అధ్యక్షుడు పడాల షణ్ముఖరావు, బీజేపీ సీనియర్ నాయకులు దుక్క శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బడియాల బాబురావు, నారాయణరావు, లక్ష్మణరావు,పైల భాస్కరరావు,నిరంజన్,వెంకట్, ధనము రేష్మ, శంకర్, సుశాంత్ విశాల్,సంతోష్ పొల్లయి, రవి పొల్లయి,తరుణ్ కార్యకర్తలు పాల్గున్నారు.

# జూన్ 20న సీఎం పర్యటన సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలి

**సీపీఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివ, మురళి**



**మదనపల్లి జూన్ 15 ప్రజా జ్యోతి** జూన్ 20న జలధార భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మదనపల్లికి వస్తున్న సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివ, మురళి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రాంతంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే హంద్రీనీవా జలాలను పూర్తిస్థాయిలో వినియోగించి చెరువులను నింపే కార్యాచరణను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో మదనపల్లి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మదనపల్లి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని,మదనపల్లి-రామసముద్రం రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించాలని కోరారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన మదనపల్లిలో టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే నూతన ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రాంతీయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఆరోగ్యం, విద్య, రోడ్లు, తాగునీరు, ఉపాధి వంటి ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన కేవలం భూమి పూజ భహిరంగ సభకే పరిమితం కాకుండా, మదనపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి స్పష్టమైన హామీలు, నిధుల కేటాయింపులు ప్రకటించాలి. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించి అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివ, మురళి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, విజయ్ పాల్గొన్నారు

# ఉజ్వల భవిష్యత్తుకు పునాది అంగన్‌వాడీ విద్యే : ప్రేమకుమారి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ ప్రేమకుమారి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ, మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు వరకు అంగన్‌వాడీలో విద్యాభ్యాసం చేయడం ద్వారా పిల్లలకు మంచి పునాది ఏర్పడుతుందని, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. చిన్నారులకు ఆశీస్సులు అందించి వారి ఉజ్వల భవిష్యత్తును కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అట్టలు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని బహుమతులుగా అందజేశారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి కుక్కర్, క్యాన్‌తో పాటు ఇతర అవసరమైన వస్తువులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రేమకుమారి, సుశీల, షకూన్ బీతో పాటు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**రామాపురం జూన్ 15 ప్రజా జ్యోతి** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు రామాపురంలోని వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై శ్రీకాంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే శ్రీ గడికోట మోహన్ రెడ్డి గ హాజరై కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. పార్టీ జెండాలు, బ్యానర్లతో కార్యాలయ ప్రాంగణం కళకళలాడగా, కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషినికొనియాడారు. మండలములోని అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డి గారిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తలతో పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకాంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు రామాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.

# నృత్య పోటీలో శ్రేయ ప్రతిభకు ప్రశంసలు




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ప్రేక్షకుల న్యాయ నిర్ణేతల ప్రశంసలు పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయ మిశ్రా కూచిపూడి నృత్య పోటీలలో పాల్గొని నృత్య పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంది. రాజమహేంద్రవరం ఆహ్వానం ఫంక్షన్ హాల్ లో శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో కళా సమ్మేళనం మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్ 2026 లో భాగంగా మూడు రోజులు సంగీత నృత్య పోటీలను నిర్వహించారు. శ్రేయ ఆదివారం సాయంత్రం చేసిన పదము కూచిపూడి నృత్యానికి నిర్వాహకులు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. ఆమెకు ప్రత్యేక బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి డాక్టర్ దాసరి శ్రీనివాసులు రిటైర్డ్ ఐఎస్ మాట్లాడుతూ ప్రాచీన కళలను కాపాడేందుకు బాధ్యతగా అందరూ కృషి చేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతురాలైన శ్రేయను అభినందిస్తూ కళలకు వైకల్యం అడ్డంకి కాదన్నారు. ధర్మాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి బి నారాయణ ఈ పోటీలలో పాల్గొన్న నృత్య కళాకారులు అందరికీ మనస్ఫూర్తిగా తమ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు డాక్టర్ జి ఉమా జయశ్రీ జయశ్రీలు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి దిశగా ఎమ్మెల్యేఎంజీఆర్.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేయాలి -- ఎమ్మెల్యే ఎంజీఆర్ రెండేళ్ల అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు ఆదేశం. పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలుపై జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గారు మరియు ఐదు మండలాల అధికారులతో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎంజీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, సాగునీటి వసతులు మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా పారదర్శకంగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. రాబోయే మూడేళ్లలో పాతపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి రావాడ వెంకటరమణ ఐదు మండలాల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటి లో సీటు సాధించిన నగళ్లపాడు వాసి రోహిణి.....



**చాగలమర్రి , జూన్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామంలోని ధామం నాగలక్షుమ్మ పుత్రిక దామం రోహిణి చాగలమర్రిలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 3వ ర్యాంక్ ఉత్తీర్ణత శాతం సాధించడంతో ఒంగోలు లోని ఐఐఐటి లో సీటు సాధించింది. రోహిణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు కోసం ఉన్నత చదువుల కొరకు నన్ను కృషి చేసిన బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ శివలక్ష్మి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. రోహిణి సీటు సాధించడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే తిరుగుబాటు తప్పదు

## పెన్షనర్ సంఘ జిల్లా అధ్యక్షులుగా బొడ్డేపల్లి జనార్ధనరావు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, శ్రీకాకుళం జిల్లా చతుర్ద మహాసభ సందర్భంగా, జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొడ్డేపల్లి జనార్ధనరావు, మణికొండ ఆదినారాయణ మూర్తి లను సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు పలువురు పెన్షనర్లు, అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన బాధ్యులు పేర్కొన్నారు. ఈ ఎన్నికకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తిరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## జ్యోతి క్షేత్రం శ్రీ కాశిరెడ్డి నాయన స్వామి ఆలయాన్ని దర్శించుకున్న డీసీసీ బ్యాంక్ చైర్మన్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (ప్రజాజ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్యోతి క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ కాశిరెడ్డి నాయన స్వామి ఆలయాన్ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అలాగే జ్యోతి క్షేత్రం ఆధ్యాత్మిక చైతన్యానికి నిలయంగా నిలుస్తూ భక్తులకు విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆవాస్ ప్లస్ లబ్ధిదారుల తుది జాబితా ఖరారు కోసం గ్రామసభలు

- నేడు మంగళవారం నుండి శనివారం వరకు అన్ని పంచాయతీలలో గ్రామసభలు
- మండల హౌసింగ్ ఏ.ఈ డి బాబూరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రభుత్వ ఆవాస్ ప్లస్ పథకం కింద గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల తుది జాబితాను ఖరారు చేసేందుకు నేటి నుండి గ్రామసభలు నిర్వహించనున్నట్లు హౌసింగ్ ఏ.ఈ డి బాబూరావు తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్లు , హౌసింగ్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో మంగళవారం నుండి శనివారం వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజుకు ఆరు పంచాయతీల చొప్పున సమావేశాలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితాను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభల నిర్వహణకు ముందు ప్రతీ గ్రామంలో దండోరా ద్వారా ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అవా స్ ప్లస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ,గ్రామస్తులు గ్రామసభలకు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వేరుశనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాష



**హొలహర్వి జూన్ 15 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీ ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తుంది. ఖరీఫ్ సీజన్ కు హొలహర్వి మండలానికి వేరుశెనగ 258 క్వింటాళ్ల ప్రభుత్వం మంజూరు చేసింది.అని మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాషా తెలిపారు. సోమవారం విరుపాపురం, బిలేహాల్ గ్రామాలలో రైతు సేవా కేంద్రాలలో వేరుశనగ విత్తనాలు పొందడానికి రైతులు నమోదు చేసుకోగలరన్నారు. ప్రభుత్వం క్వింటాం పూర్తి ధర రూ.10200/- నిర్ణయించగా అందులో రాయితీ 40% ధర రూ.4080/- సబ్సిడీ పోయి రైతువాటా ధర రూ.6120/- చెల్లించాలన్నారు. విరుపాపురంలో రైతుల నమోదు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, ఎం పీ ఈ ఓ సూరన్న ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి కానగల మునయ్య హెచ్చరిక



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జూన్ 15 (ప్రజాజ్యోతి)** అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి దళితులకు మూడెకరాల సాగు భూమి ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగ దాసరి ఇమ్మానుయేలు, మునయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు పేర్కొన్నారు. సోమవారం దళిత హక్కుల పోరాట సమితి బద్వేలు ఏరియా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పడిగా వెంకటరమణ అధ్యక్షత తో ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ దళితుల న్యాయమైన కోరికలు పరిష్కారం మరియు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దళితులపై జరుగుతున్న అన్యాయాలు భూ సమస్యలు మౌలిక సదుపాయాల కొరత, నిరుద్యోగం సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వంటి అనేక అంశాలు దళితుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు అమలు చేయడంలో విఫలమవడం వల్ల దళిత సమాజంలో అసంతృప్తి నెలకొన్నది అన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న దళితులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని ఈ కూటమి ప్రభుత్వంలో దళితులకు ఒరిగిందేమీ లేదని వారు దుయ్యబట్టారు ఇప్పటికైనా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి దళితులకు మూడెకరాల సాగుభూమి ఇవ్వాలని, అలాగే నియోజకవర్గంలోని దళిత కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, దళిత కాలనీలలో స్మశానాలకు రోడ్లు ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్సి ఎస్టీలకు షరతులు లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న దళితుల భూములను ఆన్లైన్ చేయాలని, జెడ్ హెచ్ డి సి భూముల అవకతవకలను సరిచేయాలన్నారు. లేనిపక్షంలో దళితుల సమస్యలపై నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాలు తిరిగి దళితులను చైతన్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పెంచలయ్య, జిల్లా కోశాధికారి కృప, ఉపాధ్యక్షులు విజయ్ కుమారి, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ ,సుధాకర్ జిల్లా నాయకులు చంద్రగుప్త వెంకటరమణ,వెంకటయ్య సిపిఐ నాయకులు బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

బాధితురాలు వసంతకు న్యాయం జరగాలి రావాల్సిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలి

నిబంధనలకు విరుద్ధంగా మధ్యాహ్న భోజన పథకం నుండి తొలగించడం దుర్మార్గం

ప్రధాన ఉపాధ్యాయుడు మానసికంగా వేధించడమే కాకుండా ,తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

ఉన్నతాధికారులు స్పందించి వసంతకు ఉద్యోగాన్ని పునరుద్ధరించాలి మాజీ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వర రావు హెచ్చరిక

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**స్థానిక గేటు పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) కార్మికురాలిగా పనిచేస్తున్న పొట్నూరు వసంతను నిబంధనలకు విరుద్ధంగా విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని వైసీపీ నాయకుడు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు (చిన్ని) ఆరోపించారు. బాధితురాలికి తక్షణమే న్యాయం చేయకపోతే దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా బాధితురాలు వసంత మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తనను మానసికంగా వేధించడమే కాకుండా, తప్పుడు ఆరోపణలు సృష్టించి ఉద్యోగం నుంచి తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుందన్నారు. పొట్టకూటి కోసం పనిచేసే చేతులను నరికేయడం ఎంత దారుణమో ,గేటు ఫౌండేషన్ స్కూల్ లో రెండేళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న ఆమె జీవనాధారం పై కత్తెర వేయడం అంతే దారుణమన్నారు. కనీసం ముందస్తు నోటీస్ ఇవ్వకుండా ,పని చేసిక కాలానికి గౌరవ వేతనం ఇవ్వకుండా రాజకీయ వత్తిడి ల కారణంగా ప్రధాన ఉపాధ్యాయుడు అందరూ కలిసి




ఆమెను అన్యాయంగా తొలగించారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తన ఉద్యోగాన్ని పునరుద్ధరించాలని, అలాగే తనకు రావాల్సిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

## కంబదూరు, షేక్ నబిరసూల్ వినియోగదారుల కు చేసిన సేవలు చిరస్మరణీయం

చల్లా రాజశేఖర్ చౌదరి.

**కంబదూరు జూన్ 15: (ప్రజా జ్యోతి) న్యూస్** వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం కృషి చేసిన కంబదూరు షేక్ నబిరసూల్, సేవలు చిరస్మరణీయమని అనంతపురం జిల్లా గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, పేర్కొన్నారు. చల్లా కాంప్లెక్స్ లోసంతాప సమావేశం నిర్వహించడం జరిగింది,షేక్ నబి రసూల్ ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు, సీనియర్ అడ్వకేట్ కరణం తిప్పేస్వామి,జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్,పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి తిప్పేస్వామి, ఓబుళరాజు, రోజ్లీ, తెలుగు దేశం నాయకులు డీ.ఎన్ మూర్తి, డీ.కే రామాంజనేయులు, ఐ.సుదీర్, మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి కలిసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చల్లా కిషోర్ మాట్లాడుతూ, షేక్ నబి రసూల్ వినియోగదారులలో అవగాహన పెంపొందించేందుకు అనేక చైతన్య కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగా అనంతపురం జిల్లా



వినియోగదారుల సంఘం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నబి రసూల్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల సంఘాలను




మరింత బలోపేతం చేసి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సమాఖ్య కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.వినియోగదారుల ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో మరింత విస్తరించి, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నబిరసూల్, కవి గా రచయిత గా లయన్స్ క్లబ్ లో విశేషమైన సేవలు అందించిన నబిరసూల్ కంబదూరు ప్రాంతం కావడం విశేషం అని స్ఫూర్తి నరసింహులు, జె వి వి చితప్ప, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కిరణ్ చౌదరి తదితరులు సంతాప సభలో పాల్గొన్నారు.

## దశరధపురం గ్రామంలో జబ్బ వాపు వ్యాధి నిరోధక టీకాలకార్యక్రమం

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** తొలకరి వర్షాలు కురుస్తున్నటువంటి నేపథ్యంలో పాడి పశువులకు జబ్బ వాపు బ్లాక్ క్వార్టర్ వ్యాధి షాపకుండా ముందస్తు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలను పశుసంవర్ధక శాఖ వారు వేయిస్తున్నట్లు కొరసవాడ పశు చికిత్సాలయం పశువైద్యాధికారి డాక్టర్ పారశెల్లి అనిల్ తెలియజేశారు. సోమవారం దశరధపురం గ్రామంలో జబ్బ వాపు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పాతపట్నం మండలం పరిధిలో సుమారు రెండు వేల పశువులకు ఈ టీకాలను వేయనున్నట్లు తెలియజేశారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా



కోరారు. ఈ టీకాల కార్యక్రమంలో దశరథపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ డొక్కర పురుషోత్తం, పశువైద్య సిబ్బంది శ్యామ్ సుందర్, కల్పన మరియు వాటి రైతులు పాల్గొన్నారు

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

రక్తదానం అనేది అత్యున్నత మానవతా సేవ

ప్రతీ ఆరోగ్యవంతుడ్ క్రమం తప్పకుండా రాకదానం చేయాలి

ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలి

ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస మండలంలో బ్రిడ్జి డౌన్ వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి విగ్రహం ఎదురుగా ఉన్న ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు ఆధ్వర్యంలో ప్రపంచ రక్తం రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇచ్చినవారమవుతారు అని ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు అన్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 45 యూనిట్ల రక్తం సేకరించబడింది.ఈ సందర్భంగా ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు మాట్లాడుతూ, రక్తదానం అనేది అత్యున్నత మానవతా సేవ అని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.మీరు దానం చేసే రక్తం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ఆపరేషన్లు చేసేటప్పుడు లేదా క్యాన్సర్ వంటి పెద్ద వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త జీవితాన్ని ఇచ్చినవారు అవుతారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రతి సంవత్సరం సుమారు 35 వేల యూనిట్ల రక్తం అవసరమవుతుందని తెలిపారు. తలసేమియా బాధితులు, ప్రమాదాల్లో గాయపడిన వారు, రక్తహీనతతో బాధపడుతున్న రోగులు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు మరియు ఇతర అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అత్యంత అవసరమని వివరించారు.ఒక రక్తదాత అందించే రక్తం ద్వారా ముగ్గురు వరకు రోగుల ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొంటూ, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సామాజిక సేవా సంస్థలు రక్తదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలోఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ కార్యదర్శి ఎస్. నితిన్ కుమార్, కోశాధికారి వెంకట ఉష, ట్రస్టీలు చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది హర్ష, వైద్యులు డా. పి. తాతయ్య, సపాల కృష్ణారావు మాస్టర్, ఐకాన్ వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, యువత , రక్తదాతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన దాతలకు డా. సీపాన హేమమోహనరావు చైర్మన్ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.సమాజంలోని పేద, నిరుపేద మరియు అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నేత్ర పరీక్షా శిబిరాలు మరియు వివిధ ప్రజారోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు న్యాయ అవగాహన సదస్సులు, మహిళల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, వినియోగదారుల హక్కులు, సైబర్ నేరాల నివారణ, వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.సామాజిక బాధ్యతతో యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడం, రక్తదాన ఉద్యమాన్ని విస్తరించడం, పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం కూడా సంస్థ ప్రధాన లక్ష్యాలలో భాగమని తెలిపారు.సమాజంలో ఆరోగ్యం, విద్య, న్యాయ అవగాహన మరియు మానవతా విలువలను పెంపొందించేందుకు ఐకాన్ హెల్త్ అండ్ లీగల్అవేర్నెస్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజలందరూ తమ సంస్థ చేపట్టే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు."మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తితో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

# అధికార బలంతో ప్రతి పక్షాల గొంతునొక్కలేరు.మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం.. ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ! ....- భయంతోనే పిరికిపంద చర్యలు.. వైఎస్సార్సీపీ సోషల్ మీడియా పేజీపై ఆంక్షలు దారుణం! ...- అధికార బలంతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు.. ప్రజలే బుద్ధి చెబుతారుదఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ అరాచకాలను, వైఫల్యాలను ఎండగడుతున్న వైఎస్సార్సీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని అందుబాటులో లేకుండా చేయడం అత్యంత దుర్మార్గమని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడి ప్రభుత్వం ప్రతిపక్షాల, ప్రజల గొంతు నొక్కేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని నిలిపివేయడం అనేది కేవలం ఒక పార్టీపై జరిగిన దాడి కాదు. ఇది దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి. టీడీపీ కూటమి ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, అవకతవకలను వైఎస్సార్సీపీ సాక్ష్యాధారాలతో సహా సోషల్ మీడియా ద్వారా ప్రజల ముందు ఉంచుతోంది. ప్రజా సమస్యలపై జనం గొంతుకగా నిలుస్తోంది. దీన్ని భరించలేకే, నిజాలు మాట్లాడే ప్రతిపక్ష గొంతులను నొక్కేయడానికి చంద్రబాబు ప్రభుత్వం ఇటువంటి ప్రమాదకరమైన, అప్రజాస్వామిక సంప్రదాయానికి తెరలేపింది.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం దగ్గరి నుంచి.. విమర్శనాత్మక సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ప్రజలకు కనిపించకుండా నిరోధించడం వరకు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియాపై ఇలాంటి ఆంక్షలు విధించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు.టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయాయి. వీటిని ప్రజల ముందుకు తీసుకెళ్తున్న మా పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని నిలిపివేయడం వెనుక ప్రభుత్వ కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక, తమ ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతోంది.ప్రజాస్వామ్య




ప్రయోజనాల దృష్ట్యా, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు తక్షణమే వైఎస్సార్సీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని పునరుద్ధరించాలి. చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, ప్రజా సమస్యలపై ప్రశ్నించడాన్ని, ప్రభుత్వ అరాచకాలను బట్టబయలు చేయడాన్ని వైఎస్సార్సీపీ ఆపబోదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా పేజీలను సాంకేతికంగా నిలిపివేసినంత మాత్రాన కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను, వైఫల్యాలను ప్రజల నుంచి దాచలేరు. ఒక పేజీని ఆపితే, లక్షలాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళం విప్పుతూనే ఉంటారు. అధికార బలాన్ని ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు. తక్షణమే ఈ వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఎస్.కోట డిపోఆర్టీసీ బస్సు ప్రయాణికుల కోసమా లేక సామాన్లు కోసమా

సామాజిక కార్యకర్త. మానవ హక్కుల న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ ప్రశ్న.

**అనంతగిరి మండలం. జూన్ 15. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం ప్రయాణికుల కోసం తిరగవలసిన ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ బస్సులు నేడు వ్యాపారుల సామాన్లు మోత కొరకు తిరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. విజయనగరం జిల్లా. శృంగవరపుకోట మండలానికి సంబంధించిన ప్రభుత్వ పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులు ప్రయాణికుల కోసం తిరగడం లేదని వ్యాపారుల సామాన్లు కోసం తిరుగుతున్నాయని సామాజిక కార్యకర్త మానవ హక్కుల న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ సోమవారం నాడు అనంతగిరిలో ఆదివారం నాడు ఏ.పీ ఆర్టీసీ బస్సు నెంబర్ 35. జెడ్ 0.0 5 7 గల బస్సులో జరిగిన గల సంఘటన గూర్చి వివరించారు. ఎస్ కోట డిపో నుండి కించ మండకు ఆదివారం రోజుబయలుదేరిన ఏ.పీ ఆ.ర్టీ.సీ 35.జెడ్ 0.0. 5 7 గల బస్సు కండక్టర్ ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మహిళలు కూర్చోవలసిన బస్సు సీట్లో మహిళా ప్రయాణికులను కూర్చోబెట్టకుండా వ్యాపారుల సామాన్లు కూరగాయలు.పళ్ళు తదితర బస్తా మూటలు వేసి ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతగిరి బస్టాండ్ లో శెట్టి జానకి అనే గిరిజన మహిళ అరకు వెళ్లి ఎందుకు బస్సు ఎక్కి మహిళా సీటులో ఉన్న సామాన్లు తొలగించాలని బస్ కండక్టర్ ని కోరింది బస్ కండక్టర్ సామాన్లు తొలగించడం జరగదని



ఇష్టముంటే నిలబడి ప్రయాణించు లేకుంటే దిగిపోవాలని దురుసుగా సమాధానం ఇవ్వడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు రవాణా సంస్థ నిబంధనలకు విరుద్ధంగా బస్ కండక్టర్ ప్రవర్తించాడని విలేకరులకు తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న కండక్టర్ పై సెక్షన్ 177. 178. మోటార్ వాహనాల చట్టం 1988.ప్రకారం శిక్ష పడుతుందని కార్పొరేషన్ సేవా నిబంధనల ప్రకారం విధి నిర్వహణలో ఉన్నప్పుడు వ్యక్తిగత పనులు దుష్ప్రవర్తన. కార్పొరేషన్ సంస్థ దుర్వినియోగం కార్పొరేషన్ సంస్థ దుర్వినియోగం. ప్రయాణికులకు తీవ్ర నష్టం కలిగించే ఉద్దేశంతో అధికారిక విధిని నిర్లక్ష్యం చేయడం అవుతుందని.166.ఈ.పీ.సీ లేదా



సెక్షన్ 224. బి. ఎస్ ఎస్. ప్రకారం నేరాలుగా పరిగణించబడతాయి ఇటువంటి చర్యలు ఏపీ ఆర్టీసీ ఉద్యోగుల ప్రవర్తన నిబంధనలకు విరుద్ధంగా పేర్కొనబడ్డాయని అదేవిధంగా షెడ్యూల్ తెగలకు చెందిన వ్యక్తులు అని తెలిసి బహిరంగంగా అవమానించిన లేదా కించపరిచిన ఎస్సీ.ఎస్టీ అత్యాచారాల నివారణ చట్టం 1989. సెక్షన్ల ప్రకారం మూడు బై ఒకటి (ఆర్) 3.(1)( ఎస్)3.(1) (డబల్యు) ప్రకారం నేరం ఏపీ ఆర్టీసీ నిబంధనల 1963 ప్రకారం కండక్టర్లు సస్పెన్షన్ లేదా తొలగించబడతారని న్యాయవాది బొబ్బిలి కృష్ణ గుర్తు చేశారు.

# రైతన్నలకు ఖరీఫ్ సీజన్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేయాలి

- రైతులకు సాగునీరు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్




**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం జిల్లా జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా నీటిపారుదల సలహా మండలి 33వ సమావేశంలో ఆముదాలవలస శాసనసభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ ఓనిగెడ్డ కాలువ ఆధునికరణ, నాగావళి వంశధార నదుల అనుసంధానం, వంశధార హెచ్ ఎల్ సి మిగులు పనులు, నేరేడు బ్యారేజ్ నిర్మాణం, తండ్యం లిఫ్ట్ ఇరిగేషన్, నియోజకవర్గంలోని మేజర్ మైనర్ ఇరిగేషన్ కి సంబంధించి పెండింగ్ పనులు , రీ టెండరింగ్ కొరకు మినిస్టర్ , జిల్లా కలెక్టర్ తో చర్చించారు.జిల్లాలో సాగునీటి పరిస్థితులు, నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి, రైతులకు నీటి సరఫరా, కాలువల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు సాగునీరు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు.ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే భగ్గు రమణమూర్తి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఎమ్మెల్యే గౌతు శిరీష, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు హాజరయ్యారు.జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల పనుల పురోగతి, సాగునీటి వినియోగం మెరుగుదల, రైతుల సమస్యల పరిష్కారంపై సమావేశంలో చర్చించి పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.

# గొడ్డలి పార్టీ అధినేత జగన్ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారు

: సూర్య ప్రసాద్

అమర్నాథ్ గౌడ్ హత్య ఘటన దేశం మర్చిపోలేని విషాదం

ప్రశ్నించినందుకే హత్య.. గొడ్డలి పార్టీలు లెక్కలేని దారుణాలు

అంతటితో ఆగని హంతకుడు అమర్నాథ్ కుటుంబం పైన హత్యాయత్నం

గత వైసిపి ప్రభుత్వంలో శాంతిభద్రతలు వికటించాయి నేరస్తులపై ఏం చర్యలు తీసుకున్నారు జగన్ సమాధానం చెప్పాలి జగన్ నేరస్తులకు అండగా.. మ్యారేజ్ డే చాలు వైసీపీలో సభ్యత్వం

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు.. ఎస్సీ ఎస్టీ బీసీలకు మేలు చేసింది లేదు.

ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ హత్య.. వివేకానంద రెడ్డి హత్య నిందితులను వదిలి చెల్లిని కోర్టుకు తిప్పుతున్న జగన్

కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు బాధితులకు న్యాయం.. పార్టీలకతీతంగా నేరస్తులకు శిక్ష




**పోదూరు, ( ప్రజా జ్యోతి), - జూన్ -15 :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో గొడ్డలి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారని, అమర్నాథ్ గౌడ్ ఘటన ఇందుకు నిదర్శనమని టిడిపి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పెనుమదం సొసైటీ మాజీ అధ్యక్షుడు దొంగ సూర్య ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన పోదూరులో సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం జరిగిన అమర్నాథ్ గౌడ్ ఘటన యావత్ భారతదేశం మరచిపోలేని విషాదం ఘటనగా ఆయన అభివర్ణించారు.అక్కను వేధిస్తున్నారని అమర్నాథ్ గౌడ్ ప్రశ్నించినందుకు వైసీపీ నేత, మరో ముగ్గురు కలిసి పెట్రోల్ పోసి హత్య చేశారని, ఇదే క్రమంలో గత గొడ్డలి పార్టీ పాలనలో లెక్కలేనన్ని దారుణాలు జరిగాయి అన్నారు.అమర్నాథ్ గౌడ్ హంతకుడు పాము వెంకటేశ్వరరెడ్డి బెయిల్పై బయటకొచ్చి, బాధిత కుటుంబాన్ని చంపేస్తానంటూ బెదిరించడమే కాకుండా, అర్ధరాత్రి ఇంట్లోకి వెళ్లి హత్యాయత్నం చేశాడు అన్నారు.గొడ్డలి పార్టీ హయాంలో శాంతిభద్రతలు వికటించాయి అనేందుకు అమర్నాథ్ గౌడ్ ఘటన నిదర్శనం అన్నారు. చట్టం ముందు అందరూ సమానమే, ఎవరు తప్పు చేసినా 21 రోజుల్లో శిక్ష వేస్తామని హోరెత్తించే జగన్ రెడ్డికి.. ఈ కేసుల్లోని నేరస్తులపై ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి ఆచంట నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గణపతినీడి రాంబాబు, పోదూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ దశిక రామమోహనరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు, టిడిపి తెలుగు రైతు విభాగ మండల అధ్యక్షుడు బొక్క సూర్యనారాయణ, పోదూరు నీటి సంఘం అధ్యక్షుడు కోడేటి రామకృష్ణ, టిడిపి పోదూరు గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, మినిమించిలిపాడు టిడిపి గ్రామ అధ్యక్షుడు నెక్కంటి సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాం జగన్మోహన్ రెడ్డి పాలనలో నేరస్తులకు అండగా నిలిచారని స్పష్టం చేశారు. నేరగాడైతే చాలు వైసీపీలో పార్టీ సభ్యత్వం ఉంటుందన్నారు. ప్రభుత్వాన్ని, పాలకులు చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ధ్వజమెత్తారు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రజలను మోసం చేసి జగన్ అధికారంలోకి వచ్చి ఆ సామాజిక వర్గాలకు మంచి చేసింది లేదన్నారు.ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపేసి డోర్ డెలివరీ చేసిన ఘనత ఆ ప్రభుత్వానికి దక్కింది అన్నారు.చిన్నాన వివేకానంద రెడ్డిని హత్య చేసిన నిందితులకు జగన్ కొమ్ముకాస్తూ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం ఘనుడు జగన్ అన్నారు. సొంత చెల్లిని ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిప్పుతున్న క్రూరుడు జగన్ అన్నారు.అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి అప్పటి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అండగా నిలివడమే కాకుండా.. బాధితులకు ధైర్యాన్ని కల్పించిందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బాధితులకు న్యాయం, నేరస్తులకు శిక్ష దిశగా ముందుకు వెళ్తోంది అన్నారు.నేరస్తులకు భయం పుట్టించేలా పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమంలో రెండేళ్లలోనే స్పష్టమైన ముద్ర

**ప్రతి కుటుంబం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం స్వర్ణాంధ్ర విజన్ 2047తో దేశంలో అగ్రస్థానంలో నిలుద్దాం.**

**ప్రజా సంక్షేమం -- సుపరిపాలన -- అభివృద్ధితో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిన కూటమి ప్రభుత్వం**

**గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని తిప్పి కొడదాం కూటమి ప్రభుత్వ విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేద్దాం**

**రాష్ట్ర రవాణా, యువజన -- క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి జూన్ 15 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ప్రధాన స్తంభాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిందని రాష్ట్ర రవాణా, యువజన--క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా ప్రతి కుటుంబ జీవన ప్రమాణాల మెరుగుదల, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువత భవిష్యత్‌కు బలమైన పునాది వేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

**సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాలకు నేరుగా లబ్ధి**

**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరాయని మంత్రి పేర్కొన్నారు.**

- తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందజేశారు.
- స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించగా ఇప్పటివరకు 71 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి.
- దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత ప్రయాణంతో 32 లక్షల ప్రయాణాలు జరిగాయి.
- దీపం--2 పథకం కింద ఇప్పటివరకు 4.26 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు.
- రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి 9.71 కోట్ల భోజనాలు అందించారు.
- అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు మూడు విడతల్లో జమ చేశారు.
- ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకం కింద రూ.65 వేల కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశారు.
- మత్స్యకార సేవలో కింద 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు అందించారు.
- ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున సాయం అందిస్తూ 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ చేశారు.
- పేదరిక నిర్మూలన లక్ష్యంగా 4 కార్యక్రమం ద్వారా 2 లక్షల కుటుంబాలకు చేయూత అందించారు.
- 5.5 లక్షల ఇళ్లు పంపిణీ చేసి, మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**సామాజిక న్యాయం -- అన్ని వర్గాలకు ప్రాధాన్యం**

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.**

- మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు కేటాయించారు.
- 8,427 మంది పాస్టర్లకు గౌరవ వేతనాల కోసం రూ.51 కోట్లు విడుదల చేశారు.
- ఇమాములు, మౌజన్లకు ఏడాదికి రూ.90 కోట్ల సాయం అందిస్తున్నారు.
- చేనేత రంగానికి ఉచిత విద్యుత్ అమలు చేశారు.
- ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 20 లక్షల ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టారు.
- లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించారు.

**యువత -- ఉపాధి -- ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర భవిష్యత్‌కు యువతే శక్తి అనే ఆలోచనతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని మంత్రి పేర్కొన్నారు.**

- 15,941 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించారు.
- 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి చేశారు.
- ప్రభుత్వ ఉద్యోగులకు రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించారు.
- అన్ని విభాగాల్లో కలిపి 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.
- 10 వేలకుపైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు.

**మౌలిక వసతులు -- పెట్టుబడులతో వేగవంతమైన అభివృద్ధి**

**ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మౌలిక వసతుల రంగంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు.**

- 20,060 కి.మీ పాత్ హోల్ ఫ్రీ రోడ్లు పూర్తి చేశారు.
- రూ.2,500 కోట్లతో రహదారి నిర్మాణాలు కొనసాగుతున్నాయి.
- అమరావతిని భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేస్తున్నారు.
- రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి.
- 175 నియోజకవర్గాల్లో మీవీజు పార్కులు ఏర్పాటు లక్ష్యంగా చర్యలు చేపట్టారు.
- గ్రీన్ ఎనర్జీ రంగంలో 90 గిగావాట్ల సామర్థ్య ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయి.

**వ్యవసాయం -- నీటి నిర్వహణ -- గ్రామీణాభివృద్ధి**

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.**

- రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో చెల్లింపులు అమలు చేస్తున్నారు.
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.24 వేల కోట్ల వ్యయం చేశారు.
- పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా వంటి కీలక ప్రాజెక్టుల్లో పురోగతి సాధించారు.
- రాష్ట్రవ్యాప్తంగా కాలువల ఆధునీకరణ, పూడికతీత, నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.గొడ్డలి పోటువెన్నుపోటు పేటెంట్ సైకోదే - 85% హామీలు ఎగనామం పెట్టిన జగన్

మద్య నిషేదం హామీకి వెన్నుపోటు పొడిచి విషపూరిత మద్యంతో 3రూ.3,500 కోట్లు మద్యంలో లూటీ చేసి తాడేపల్లి ప్యాలెస్కు తరలించారు.విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి వెన్నుపోటు పొడిచి 9 సార్లు ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారాలు ప్రజలపై మోపాడు.మెగా డీఎస్సీ, జనవరిలో జాబ్ క్యాలెండర్ హామీకి వెన్నుపోటు నిర్వీర్యం. గంజాయి, డ్రగ్స్ యువతఇద్దరు బిడ్డలకు అమ్మఒడి హామీ పై మాట తప్పి ఒక్కరికే ఇచ్చి తల్లుల్ని మోసం చేశారు.అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి, నాన్న బుడ్డీలో మద్యం రేట్లు పెంచి ఐదేళ్లల్లో రూ.3 లక్షలు ఒక్కో మందు బాబు కుటుంబం నుంచి లాక్కున్నారు. ఇలా నవరత్నాల్ని నవ మోసాలు చేశారు.జీఓ 117 తెచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నివాస ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ల్ని మూసివేసి, 5 లక్షల మంది పేద విద్యార్థుల్ని విద్యకు దూరం చేశారు. జీఓ 117ను లోకేష్ రద్దు చేశారు.రాజన్న అన్న క్యాంటీన్లు తెస్తానన్న హామీకి వెన్నుపోటు పొడిచి ఉన్న అన్న క్యాంటీన్లు రద్దు చేశారు.అంగన్ వాడీ - ఆశాలకు తెలంగాణ కన్నా రూ.1000 అదనపు జీతం హామీపై మాట తప్పారు.20 లక్షల గృహాలు ఇస్తానన్న హామీకి వెన్నుపోటు, సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు లూటీ.సాగునీటి ప్రాజెక్టులన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్న హామీపై మాట తప్పి, ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యాము గల్లంతు చేసి 39 మంది ప్రాణాలు పోగొట్టారు.ఇలా నవరత్నాలు, మేనిఫెస్టో, పాదయాత్ర హామీల్లో 85 శాతం ఎగనామం పెట్టారు.2014-19 మధ్య చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి రద్దు చేశారు. విదేశీ విద్య రద్దు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 100కు పైగా పథకాలను రద్దు చేశారు. ఇలా బీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించాడు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షలాది ఎకరాల భూముల కబ్జాకు కుట్ర చేశారు.అమరావతి, పోలవరం డయాఫ్రం వాల్, ప్రార్థనాలయాల్ని, పౌరుల ఆస్తుల్ని ధ్వంసం చేశారు.ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం తెచ్చారు.చివరకు తండ్రి ఆస్తిలో చెల్లికి సగభాగం ఇవ్వాలన్న మహిళా ఆస్తి హక్కు చట్టానికి వెన్నుపోటు.తన అవలక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం జగన్ నైజంగొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని తిప్పి కొడదాం కూటమి ప్రభుత్వ విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేద్దాం స్వర్ణాంధ్ర విజన్ 2047తో దేశంలో అగ్రస్థానంలో నిలుద్దాంప్రజల నమ్మకమే ప్రభుత్వానికి బలంసంక్షేమం--అభివృద్ధి--పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రతి పథకం వెనుక ఒక కుటుంబం ఆశ ప్రతి నిర్ణయం వెనుక ప్రజా ప్రయోజనం ప్రతి విజయం వెనుక రాష్ట్ర ప్రజల విశ్వాసం ఉంది" అని మంత్రి పేర్కొన్నారు.

# బాల్య వివాహం బతుకు ఆగంపై రాష్ట్రవ్యాప్త పోరు

**తరుణి స్వచ్ఛంద సంస్థ తో అవగాహన ఒప్పందం చేసుకున్న తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ**



**హైదరాబాద్ :** రాష్ట్రంలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణలను అరికట్టేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక అడుగు వేసింది. ఈ దిశగా బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా నిరోధం వంటి అంశాల్లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న తరుణి స్వచ్ఛంద సంస్థతో మహిళా, శిశు సంక్షేమ శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఒఝా, తరుణీ ఫౌండర్స్ మమతా రఘువీర్, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, బాల్య వివాహం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, అది బాలికల భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం, ఆర్థిక స్వావలంబన దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. బాల్య వివాహం-బతుకు ఆగం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా కేంద్రంగా ఈ ప్రచారం మరింత విస్తృతంగా జరగాలన్నారు. తెలంగాణలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల నివారణకు ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఇప్పుడు తరుణి వంటి అనుభవజ్ఞ సంస్థ సహకారంతో ఈ ప్రయత్నాలను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ ఒప్పందం ద్వారా అంగన్వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు, సీడీపీవోలు, ఇతర శాఖల క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే సామాజిక మాధ్యమాలు, డిజిటల్ ప్రచార కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలు, మైనర్ గర్భధారణల ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, "ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునే వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత. బాల్య వివాహాలకు పూర్తిగా ముగింపు పలకడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. తరుణి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ మమతా రఘువీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల తగ్గింపునకు సాంకేతిక సహకారం, అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి డాన్స్ కాంపిటీషన్లో జగిత్యాల జిల్లా బాలికకు ద్వితీయ బహుమతి




**జగిత్యాల :** సికింద్రాబాద్లోని హరిహర కళాభవన్లో సినిమా కొరియోగ్రాఫర్ జీ శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 'నువ్వా నేనా' అనే టైటిల్ తో డాన్స్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి డాన్సర్లు పాల్గొని తమ ప్రతిభను చాటారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎన్డీఎస్ డాన్స్ అకాడమీ నుంచి మౌళి ఠాకూర్ సీనియర్ సోలో వెస్టర్న్ క్యాటగిరిలో పాల్గొని ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు బాలికకు మెమొంటోను, నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఫేమస్ సినిమా కొరియోగ్రాఫర్లు జానీ మాస్టర్, నగేష్, కృష్ణ జగిత్యాలకు చెందిన ఎండీఎస్ డాన్స్ అకాడమీ మాస్టర్లు మణిదీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు గనులు తీసుకొస్తే లక్షకు ఉద్యోగాలు వస్తాయి: కల్వకుంట్ల కవిత

**మంచిర్యాల :** తెలంగాణ రక్షణ సేన చేపట్టిన "బొగ్గుబాయి" కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మైన్-1ను సందర్శించారు. అక్కడ సింగరేణి కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన గేటు మీటింగ్‌లో ఆమె రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాంతాలకు వచ్చి వినతిపత్రాలు ఇస్తూ కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కార్మికులకు హక్కుగా రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బొగ్గు గనులు తీసుకొస్తే లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు సృష్టించవచ్చని, కానీ ప్రభుత్వం అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను మూసివేసి ఓపెన్ కాస్ట్‌లను పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సంస్థకు బకాయి ఉన్న రూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ముట్టడి తర్వాతే నెలకు రెండుసార్లు జరగాల్సిన మెడికల్ బోర్డులను నిర్వహించే పరిస్థితి వచ్చిందన్నారు. కార్మికుల హక్కుల కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ సంయుక్తంగా పోరాడుతాయని కవిత ప్రకటించారు. ఈ ఐక్యత రానున్న ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, కార్మికుల కోసం హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ రాజీలేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు.

## కిషన్ రెడ్డికి మోడీ శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## శాతవాహనలో జాతీయ సేవా పథకంపై సమీక్ష

**వాలంటీర్ల సేవలను విస్తరించి సమాజ కార్యక్రమాలు పెంచాలి**

**డాక్టర్ మనోహర్**

**కరీంనగర్ :** కరీంనగర్ స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులతో సమీక్షలో విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారులు తమ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాలంటీర్ల సేవలను విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హరిత దళం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి బాధ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వ్యర్థాల సేకరణ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవలంబించాల్సిన నాలుగు రంగుల చెత్తబుట్టల విధానం గ్రీన్ బ్లూ రెడ్ బ్లాక్ విధానాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిరుపతి రెడ్డి జాతీయ సేవా పథకం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్, కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్, డిస్టిక్ యూత్ ఆఫీసర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ కంచు తిరుపతి, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ ప్రదీప్ రాజ్, డాక్టర్ అనిల్ కుమార్, డా.భాగ్యలక్ష్మి, డాక్టర్ వై ప్రసాద్, వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ఎమ్మెల్యే గుండాగిరి బంద్ చెయ్

**ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుంది**

**కవిత హెచ్చరిక**

**మంచిర్యాల :** మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను గుండాగిరి బంద్ చెయమని తెలంగాణ రక్షణ సేన నేత కవిత హెచ్చరించారు.ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుంది. ఈ ప్రాంత ప్రజల ప్రేమను పొంది అన్ని చోట్ల టీఆర్ఎస్ జెండా ఎగురేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి కారణంగానే సింగరేణి సంస్థ నష్టపోతోంది. కార్మికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతూ సంస్థను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారు. గుంటనక్క మాయలో కిషన్ రెడ్డి పడ్డాడు.. ఆయన లేఖ రాయగానే ఈయన ఆరా తీస్తుండు. మేము సింగరేణికి వెళ్తున్నామని తెలిసే గుంటనక్క అక్కడకు వచ్చింది. సింగరేణి హక్కులను కాపాడేది హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. జీఎం చేసే పనులను సీఎం, క్లర్క్ చేసే పనులను డిప్యూటీ సీఎం చేస్తున్నారు. న్యాయం చేయగలిగే పరిస్థితుల్లో ఉండి ప్రతిపక్షాల మాదిరిగా కార్మికుల దగ్గరకు వస్తున్నారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నాం.. రాష్ట్ర ప్రభుత్వం వాటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలి . కిషన్ రెడ్డి ఈ భూమి పుత్రుడైతే సింగరేణికి మేలు చేయాలని అన్నారు. మంచిర్యాల నుంచే బొగ్గుబాయి యాత్ర ప్రారంభించుకోవటం ఆనందంగా ఉంది. తెలంగాణలో మేము ఒక ప్రాంతీయ పార్టీగా తెలంగాణ రక్షణ సేనను ప్రారంభించాం. రైతులు, సింగరేణి కార్మికులు ఇలా ఎన్నో అంశాలపై మాట్లాడుతున్నాం. ఇవ్వాళ సింగరేణిలో చాలా మంది కార్మికులను తగ్గించే కుట్ర చేస్తున్నారు. ఓపెన్ కాస్ట్ అంటూ కార్మికులను తగ్గించాలని ప్రయత్నిస్తున్నారు. కానీ అండర్ గ్రౌండ్ మైనింగ్ ద్వారా ఇంకా ఎక్కువ మైనింగ్ చేయవచ్చు. అదే విధంగా తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించవచ్చు.



# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.



# కన్నీళ్లు పెట్టించే కథ

విజయ్ ఆంటోని, స్వాసిక జంటగా నటిస్తున్న చిత్రం 'వంద దేవుళ్లు'. రైతు నేపథ్య కథాంశమిది. శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రామాంజనేయులు జవ్వాజి నిర్మించారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు నిహారిక కొణిదెల, త్రినాథరావు నక్కిన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. 'బిచ్చగాడు' సినిమాతో దర్శకుడు శశి తనకు కొత్త జీవితాన్నిచ్చాడని, ఆ సినిమా తరహాలోనే 'వందదేవుళ్లు' భావోద్వేగభరితంగా సాగుతుందని, ఈ కథ విని కన్నీళ్లను ఆపుకోలేకపోయానని విజయ్ ఆంటోని అన్నారు. 'బిచ్చగాడు' కంటే గొప్పగా చిత్రాన్ని తీశారని నిహారిక కొణిదెల ప్రశంసించింది. "తల్లీకొడుకుల కథ ఇది. 'బిచ్చగాడు' కథకు పూర్తి భిన్నంగా ఉంటుంది. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని దర్శకుడు శశి తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బాలాజీ శ్రీరామ్, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి, దర్శకత్వం: శశి.

# రవితేజ పాంచ్ పటాకా

హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.



# 12 ఏండ్ల తర్వాత..

ప్రస్తుతం సినిమాలకంటే రాజకీయపరమైన కారణాలతోనే అగ్ర కథానాయిక త్రిష వార్తల్లో నిలుస్తున్నది. తమిళనాడు సీఎం విజయ్ సన్నిహితురాలిగా చలామణి అవుతూ అక్కడి రాజకీయ వర్గాల్లో కూడా ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇదిలావుండగా త్రిష నటించిన ఓ తమిళ సినిమా 12 ఏండ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. వివరాల్లోకి వెళితే.. అరవింద్‌స్వామితో త్రిష నటించిన 'శతురంగ వట్టై-2' 2014లో చిత్రీకరణ పూర్తిచేసుకుంది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా సినిమా విడుదలకు నోచుకోలేదు. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీకి ఆర్‌వీ నిర్మల్‌కుమార్ దర్శకుడు. హెచ్ వినోద్ కథనందించారు. త్రిష దక్షిణాదిలో అగ్ర కథానాయికగా దూసుపోతున్న రోజుల్లో చేసిన సినిమా కావడంతో ఇప్పటికీ ఆమె అభిమానులు రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం తమిళనాట త్రిషకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందని నిర్మాతలు ధీమాతో ఉన్నారట. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారని సమాచారం.





# మీ అభిమానం వెలకట్టలేనిది

'మూడేళ్లయింది నేను సినిమాలు చేసి. అయినా మీ నుంచి అదే ప్రేమ. వెలకట్టలేని అభిమానం ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. నిర్మాతకు ఎంత స్ట్రెస్ ఉంటుందో ఈ సినిమా ద్వారా తెలిసింది. నిద్రను కూడా దూరం చేసుకొని అంతా ఈ సినిమాకు పనిచేశారు. వారివల్లే ఈ పాత్రను సమర్థవంతంగా పోషించగలిగాను. టెక్నికల్‌గా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. పాటలు బావుంటాయి. కచ్చితంగా ఈ బంగారం అందరికీ నచ్చుతుంది' అని అగ్ర నటి సమంత అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి నిర్మించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'. నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సమంత మాట్లాడారు. డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో ఇంతకష్టపడ్డ సినిమా లేదు. టీమ్ వల్లే ఇంత త్వరగా సినిమా చేయగలిగాను. ఈ నెల 19న థియేటర్లలో సమంత విశ్వరూపం చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా సంగీత విధ్వాంసురాలు శోభారాజ్, డి.సురేశ్‌బాబు, రాజ్ నిడుమోరు, డీకే, దేవకట్టా, స్వప్నదత్, వై.రవిశంకర్, శ్రీముఖి, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, శ్రీలక్ష్మిలతోపాటు చిత్రబృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,